జన రాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 5 సంచిక - 07 | పక్షపత్రిక | ఏప్రిల్ 1-15, 2014



## సుపరిపాలనకు ఓటు వెయ్యండి

## ఎన్నికల పొత్తులలో సంశయాలూ ... సంకటాలూ !

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు మార్గదర్శకాలు

# AMG INDIA INTERNATIONAL

## H.Q. CHILAKALURIPET, GUNTUR DT.

## 46 Years of Service to Mankind & God

## 1968 - 2014

*AMG India International is an indigenous Christian Voluntary Organization. AMG Stands for "Advancing the Ministries of the Gospel". AMG aims at the wholesome development of body, mind and soul of the downtrodden communities and their children without discrimination of caste, colour and creed. All services including education, feeding, clothing, medical aid are free of charges. The main objectives are to provide services to the underprivileged, backward on par with the privileged. The work is being done in Andhra Pradesh State, Orissa State and Chennai in Tamilnadu State.*



**Evg. Dr. S. John David**
Founder



*Evg. Dr. S. John David receiving National Award for child welfare in 1995 from Dr. Shankar Dayal Sharma, President of India*

| S.No | DETAILS | No.Of Beneficiaries |
|---|---|---|
| 01. | Child Care & Education | 14,400 |
| 02. | Milk Projects | 4,250 |
| 03. | Day Care Centers | 8,400 |
| 04. | Health | 25,000 |
| 05. | Technical Education | 2,500 |
| 06. | Old Age Beneficiaries | 7,500 |
| 07. | Rehabilitation Activities | 12,500 |
| 08. | Leprosy Victims Rehabilitations | 3,500 |
| 09. | Community Workers | 2,000 |
| 10. | Children of Life Prisoners | 1,000 |
| 11. | Children of Suicide Farmers | 1,250 |
| 12. | Children of HIV/ AIDS victims | 1,900 |
| 13. | Rations to HIV/AIDS Patients | 1,900 |
| 14. | Rations to Leprosy Victims | 3,000 |
| 15. | Rations to TB Patients | 1,200 |
| 16. | Children of Limekiln workers | 750 |
| 17. | Ration to Blind people | 500 |
| 18. | Children of Blind Persons | 500 |
| 19. | Housing Helps | 35,500 |
| 20. | Drinking Water | 30,000 |
| | **Total Beneficiaries** | **1,57,550** |



**Rev. Dr. Arun Kumar Kanti Mohanty**
President & Director



Rev. Dr. Arun Kumar Kanti Mohanty receiving the Best Social Work Award from Sri N. Kiran Kumar Reddy Hon'ble Chief Minister of AP

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక ఏప్రిల్ 1-15, 2014

సంపుటి - 5 సంచిక - 07

## లోపలి పేజీల్లో...

వారసత్వ రాజకీయాలను ఓడించండి................. 6

రెండు రాష్ట్రాల్లో యువత భవిష్యత్తును నాశనం చేసేలా రుణమాఫీల్ని ప్రకటిస్తున్నారు : జేపీ హెచ్చరిక ........... 8

2014 ఎన్నికలకైనా సరైన బహిరంగ చర్చలుండాలి. 10

అంకెల్ని, వివరాల్ని విడుదల చేసిన జేపీ ............... 13

ఎన్నికల పొత్తులలో సంశయాలూ... సంకటాలూ !.. 15

ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు మార్గదర్శకాలు..... 21

## సంపాదక వర్గం

డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు

డి.వి.వి.యస్. వర్మ
సంపాదకులు

### సంపాదక వర్గం

పి. రవిమారుత్
బండారు రామ్మోహన్‌రావు
ఓంకార్
డా॥ ఆలూరి విజయలక్ష్మి
కె.వి. కుటుంబరావు

బుక్ & కవర్ డిజైన్ : కె. శ్రీలత
ఫోటోలు : ఎస్. సందీప్ కుమార్

# ఈ పక్షం చాట్ మసాలా

1. 'పుట్టిల్లు-మెట్టినిల్లు'
చెల్లింపువార్తలకు రాజధాని మహారాష్ట్ర
**రాజధాని ఏదైనా పుట్టిల్లు ఆంధ్రప్రదేశ్**

2. 'పక్క మీట'
మీటనొక్కితే బి.సిలకు రాజ్యాధికారం – చంద్రబాబు
**తెలంగాణాలో సరే ! మరి సీమాంధ్రలో సంగతేంటి**

3. మరణమృదంగం
కాంగ్రెస్ గెలిస్తే బడుగులకే సి.యం. – పనబాక
**దింపుడుకళ్ళం ఆశ అంటే ఇదే**

4. ద్వైతం - అద్వైతం
అవినీతిపై భాజపాది ద్వంద్వవిధానం – రాహుల్
**వారిది ద్వైతం తమది అద్వైతం**

5. క్రోకోడైల్ ఫెస్టివల్
ఎన్నికల కోడ్ ముగిసేదాకా ప్రస్తుత విద్యుత్ ఛార్జీలే
**కోడ్ ముగింపుతో వాయింపు మొదలు**

6. కీ 'చక్రం'
ఎన్నికల తర్వాత చక్రం తిప్పేది నేనే – ఎర్రబెల్లి
**కీ బాబుది - చక్రం ఎర్రబెల్లిది**

7. సీటే స్వీటు
ఖమ్మం సీటుకు నారాయణ పోటీ
**సీటు వస్తే ఏ రాష్ట్రమైనా స్వీటే**

8. స్వంత దృష్టి
బి.జె.పి.కి దూరదృష్టి లేదు – జస్వంత్‌సింగ్
**వృద్ధుల్ని వదిలించుకోవడం దూరదృష్టి కాదంటారా**

9. పంచుడు న్యాయం
బోగస్‌నోట్లు పంచిన వైకాపా – తెదేపా ఆరోపణ
**నోట్లు పంచడంలోనూ తెదేపాదే నిజాయితీ**

10. గడీ పర్ గడీ
గడీపాలన తెస్తారా – పొన్నాల
**దొరల గడీ వారిది - ఢిల్లీ గడీ తమరిది**

11. వీకెండ్ మజా
ఉద్యోగులకు 5 పనిదినాలు – చంద్రబాబు
**తగ్గింపు సరే - మరి వీకెండ్ అలవెన్సు కూడా ఇస్తే మజా అంటున్నారు**

❖❖❖

# కార్టూన్ కార్నర్




## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

*8-2-674బి/2/9, ప్లాట్ నం : 93*
*హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,*
*బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034*

***ఫోన్ నంబర్లు :***
***040- 23311817, 23311819,***
***23311820, 23312829***
***ఫ్యాక్స్ : 040-23310612***

accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: **040-23311817**

*విడి ప్రతి : రు. 10 ,*
*ఏడాది చందా : రు. 200*
*మూడేళ్ళ చందా : రు. 500*

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: *62007167836* ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# కొత్త ఆకాంక్షలు - పాత రాజకీయం

## సంపాదకీయం

ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలు కాగానే రెండు రాష్ట్రాలు ఏర్పడనున్నాయి. తెలంగాణా ప్రాంతంలో కొత్త రాష్ట్రాన్ని సాధించుకున్నామన్న నేపథ్యం వుంది. అన్ని సమస్యలకు ప్రత్యేక రాష్ట్రమే పరిష్కారంగా ఇక్కడ ప్రజల ఆకాంక్షలు రూపుదిద్దుకున్నాయి. పైగా హైదరాబాద్ నగరం అందులో భాగం కావడం, మిగులు బడ్జెట్‌తో నడక ప్రారంభించడం ఈ ఆకాంక్షల్ని ఆకాశానికి ఎత్తుతున్నాయి. తెలంగాణా తెచ్చింది ఇచ్చిందీ తామేనంటూ కాంగ్రెస్ జబ్బలుచరుచుకుంటుంటే, తెలంగాణా ఉద్యమానికి ఊపిరులూదింది సాధించింది తామేనంటూ తెరాస, మేము లేకపోతే ఇది జరిగేది కాదంటూ బి.జె.పి, చంద్రబాబు లేఖతోనే అది సాధ్యపడిందంటూ తెలుగుదేశం పార్టీలు ఎవరికి వారే తెలంగాణా వారసులుగా ప్రకటించుకుంటున్నాయి. బంగారు తెలంగాణా మాతోనే సాధ్యమంటే మాతోనే అంటూ వాగ్దానాల వర్షం కురిపిస్తున్నారు. అరచేతిలో స్వర్గాన్ని అందరూ ఆయా పార్టీల అద్దాలలో చూపిస్తున్నారు. తాయిలాలు, ఓటు బ్యాంకు ప్రకటనలు తప్ప హైదరాబాద్ నగరాభివృద్ధికి, తెలంగాణా స్వయం సమృద్ధికి సమగ్ర ప్రణాళికలు మాత్రం ఎవరూ ప్రకటించడం లేదు.

మరొక పక్క సీమాంధ్రలో తాము కోల్పోయామన్న భావన వుంది. రాజధాని లేక లోటు బడ్జెట్‌తో, విద్య, ఉపాధి అవకాశాల లోటుతో భవిష్యత్తుపట్ల ఆందోళన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయం, 5 ఏళ్ల ప్రత్యేక ప్రతిపత్తి వారిని అంతగా ఆకట్టుకోలేకపోయాయి. ఆశావహమైన ఉజ్వల భవిష్యత్తుకు దారులు వేసే వారి కోసం అర్రులు చాస్తున్నారు. ఇక్కడ విభజన పుణ్యం, పాపం ఎవరిది అన్నదే రాజకీయ పార్టీల ప్రధాన చర్చ అయింది. సమైక్యత కోసం పోరాడింది మేమంటే మేమంటూ ప్రజల్ని ఆ మైకంలోనే ఉంచేప్రయత్నాలు చేస్తున్నారు. భవిష్యత్తుకు గల అవకాశాల మీద విశ్వాసాన్ని పెంచడానికి గల నిర్దిష్ట ప్రణాళికల్ని ఏ పార్టీ ప్రకటించడం లేదు.

అటు తెలంగాణాలో, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీలన్నీ తరతమ బేధాలున్నా అన్నీ పాత రాజకీయ పోకడలనే అనుసరిస్తున్నాయి. ఉభయ ప్రాంతాలలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులకు ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే ప్రయత్నాలు వారు చెయ్యడం లేదు. ఈ పార్టీలకు అలాంటి దూరదృష్టి మచ్చుకు కూడా లేదు. ప్రజలకు మంచి చెయ్యాలన్న తపన కంటే అధికారంలోకి ఎలా రావాలన్న యావ స్పష్టంగా కనిపిస్తున్నది.

అన్నీ పార్టీలు ఆయారాం, గయారాంలను ప్రోత్సహిస్తున్నాయి. ఒకో ప్రాంతంలో ఒకో పార్టీ కనుమరుగైతే ఆ నాయకులు ఇతర పార్టీలలో ప్రత్యక్షం అవుతున్నారు. మళ్లీవాళ్లు, వాళ్ల కుటుంబీకులు ఏదో ఒక పార్టీ నుండి పోటీకి సిద్ధం అవుతున్నారు.

మరో పక్క రాజకీయరంగంలో కార్పొరేట్ శక్తుల ప్రభావం బలీయంగా కనిపిస్తున్నది. అడ్డదారుల్లో కోట్లు సంపాదించిన వారు; రియల్టర్లు కాంట్రాక్టర్లు, మద్యం మాఫియాలు అందరూ ఏదో ఒక పార్టీ తరపున అభ్యర్థులవుతున్నారు. అసెంబ్లీకి 20, 25 కోట్లు ఖర్చుపెట్ట లేని వాళ్లకి ఏ పార్టీలోనైనా సీటు దొరికే స్థితి లేకుండా పోయింది. రాజకీయం వ్యాపారమైనప్పుడు పైగా లాభసాటి వ్యాపారమైనప్పుడు ఇలాంటి వైపరీత్యం జరిగి తీరుతుంది. ఎన్నికలు ప్రజల కోసం అన్న ధ్యాస పార్టీలు ఏనాడో వదిలేశాయి. ఎన్నికలు అధికారం కోసం, పార్టీల కోసం, అభ్యర్థుల స్వప్రయోజనాల కోసం అన్నది పైచేయి అయింది. అందుకే మున్సిపల్ ఎన్నికల్లోనే ఓటు 2000 నుండి 5000 వరకు పలికింది. ఇది పూర్తిగా వికృత ప్రజాస్వామ్యం. వీళ్ల చేతుల్లో అధికారం పెడితే రాష్ట్రాల అభివృద్ధి ఆగిపోతుందే తప్ప ముందుకుసాగదు.

ప్రజలు డబ్బుకీ, కులానికి, ప్రాంతానికి ఓటేసే పరిస్థితి నుంచి బైటపడాలి. కొత్తగా రంగంలోకి వచ్చిన యువ ఓటర్లు, రాజకీయం పట్ల ఆసక్తి చూపుతున్న మధ్యతరగతి తమ కసిని ప్రదర్శించడం ముఖ్యం కాదు. ఎవరినో ఒకరిని ఓడించడం ముఖ్యం కాదు. మానవాభివృద్ధి, మౌలిక సదుపాయాల వృద్ధి, ఉపాధి, మంచి ప్రమాణాల విద్య, ఆరోగ్యం, మద్యనియంత్రణ, జీవనభద్రత వంటి అంశాలపైనా అవినీతిలేని సుపరిపాలన మీద తమ గళం విప్పాలి. అప్పుడే రాజకీయ పార్టీల ఎజెండాలో ఈ అంశాలు చోటు చేసుకుంటాయి. లేకపోతే ఈ తాయిలాల రాజకీయమే దక్కుతుంది. పార్టీలు మారతాయి, జెండాలు మారతాయి, నాయకులు మారరు. జనజీవనం మారదు. ♦

# వారసత్వ రాజకీయాలను ఓడించండి

## -యువతకు జేపీ పిలుపు-

వారసత్వ రాజకీయాలకంటే యువతకు అవమానకరమైనది ప్రజాస్వామ్య, స్వేచ్ఛాయుత సమాజంలో మరొకటి ఉండదని, నాయకత్వం, అధికారం మా కొడుకులు, కూతుళ్లు, అల్లుళ్లు, కుటుంబ సభ్యుల జన్మహక్కు ఓటు వేయండి అని వచ్చే పార్టీలను తెలంగాణ, నూతన ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలోనూ కసిగా ఓడించాలని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ పిలుపునిచ్చారు. 'నాయకుల పిల్లలతో సమానంగా మీ పిల్లలు ఆత్మగౌరవంతో ఉండాలోలేదో తేల్చుకోవాలని ప్రతి తల్లిని, తండ్రిని అడుగుతున్నా' అన్నారు.

**పార్టీ నాయకత్వం, అధికారం మా కుటుంబం జన్మహక్కు అని టీఆర్ఎస్ అధ్యక్షుడు కె. చంద్రశేఖర రావు బరితెగించి ప్రకటించటంపై లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కటారి శ్రీనివాసరావుతో కలిసి డా॥జేపీ లోక్‌సత్తా పార్టీ ప్రధానకార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.**

**జేపీ మాట్లాడుతూ...** మనం ఏ అంశాలను చూసి సిగ్గుపడాలో వాటిని చూసి గర్వపడే దౌర్భాగ్యాన్ని ఆ పార్టీల నేతలు ప్రదర్శిస్తున్నారన్నారు. స్వార్థం, అహంకారం, ఓటు వేసే ప్రజల పట్ల చులకనతోనే ఇలాంటి ధోరణులతో వ్యవహరిస్తున్నారన్నారు. మన ప్రజాస్వామ్యంలో తప్పులున్నాయి, మార్పుకి మార్గాలు వేద్దాం అని చెప్పాల్సిందిపోయి ఇది ఇంతే, ఇదే సరైనది అని పూర్వం రాజులు దైవాంశసంభూత వాదనతో అడ్డమొచ్చిన ప్రజల తలలు తెగనరికిన రీతిలో మాట్లాడటం సహించరానిదన్నారు. ఆ రాచరికాన్ని వద్దనుకునే మనం ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకున్నామని గుర్తుంచుకోవాలన్నారు. సమాజంలో సగభాగం ఉండి, మార్పు పట్ల తపన, నాయకత్వ లక్షణాలున్న అనేకమంది యువత అలాంటి పార్టీలలో జెండాలు మోసే కూలీలు, పల్లకీలు మోసే బోయీలుగానే మిగిలిపోతున్నారన్నారు. ఒక కుటుంబంలో పుట్టటం నాయకత్వానికి అనర్హత కాకపోయినా, అది మాత్రమే అర్హత అంటే ఖచ్చితంగా దాన్ని తిరస్కరించాల్సిందేనన్నారు.

ఈవేళ భారత పార్లమెంటులోని 30 ఏళ్లలోపు సభ్యులంతా ఏదోక నాయకుడు, నాయకురాలి కుటుంబానికి చెందినవారేనని, లోక్‌సభ సభ్యుల్లో 163 మంది వివిధ రాజకీయ కుటుంబాల నుంచి వచ్చినవారేనని, వారసత్వ రాజకీయాలకు బీజం వేసిన కాంగ్రెస్ పార్టీలో 40 ఏళ్లలోపు వారిలో 95శాతం మంది వారసత్వ రాజకీయాలతో వచ్చినవారేనని, ప్రతి రాష్ట్ర శాసనసభలోనూ ఇదే తంతు కొనసాగుతోందని జేపీ సోదాహరణంగా వివరించారు. పార్టీల అగ్రనాయకత్వమైతే ఒకట్రెండు పార్టీలు మినహాయించి తరతరాలుగా కొన్ని కుటుంబాల చేతుల్లోనే కొనసాగుతున్నాయన్నారు. ఈ దేశంలో, మీ పార్టీల్లో మీ కొడుకులు, కూతుళ్లు తప్ప సమర్థులెవరూ లేరా అని ప్రశ్నించారు. కొడుకులు, కూతుళ్లు కాకుండా మిగిలిన అభ్యర్థులను కేవలం కోట్ల రూపాయల డబ్బు ప్రాతిపదికన, అది కూడా అక్రమ సంపాదనపరుల్ని ఎంపిక చేస్తున్నారని, దీన్నుంచి బైటపడకపోతే ఈ దేశాన్ని ఏరకంగానూ రక్షించుకోలేమని అన్నారు. వారసత్వ రాజకీయ పార్టీల పట్ల ప్రజ్వరిల్లుతున్న ద్వేషం పార్టీల్ని సమాధి చేయటమో లేదా అరాచకత్వానికి దారితీయటమో జరక్కముందే పార్టీల నాయకత్వం మేలుకోవాలన్నారు.

**మెడికల్ పి.జి ఎంట్రెన్స్‌లో అవకతవకలపై** విద్యార్థులు అందించిన ఆధారాలతో గవర్నర్‌కి లోక్‌సత్తా ఇచ్చిన ఫిర్యాదుతో జరిపిన విచారణలో పరీక్షల నిర్వహణలో అవకతవకలున్నాయని, పత్రాలు లీకయ్యాయని స్పష్టంగా తేలినందున దోషులను శిక్షించటంతోపాటు విద్యార్థులకు న్యాయం చేయటం మీద ప్రధానంగా దృష్టి పెట్టాలని జేపీ విజ్ఞప్తి చేశారు. తప్పుడు ర్యాంకులు పొందినవారిని పక్కనపెట్టి అర్హులైన విద్యార్థులకు మాత్రమే ర్యాంకుల్ని ఇవ్వటం సాధ్యంకాని పక్షంలో విద్యార్థులు విద్యాసంవత్సరం నష్టపోకుండా వెంటనే ఎం.సి.ఎ అనుమతితో పరీక్షను మళ్లీ నిర్వహించాలని కోరారు. లీకైన పేపర్లకు ర్యాంకుల్ని ఇవ్వటం దాదాపు సాధ్యం కాదు కాబట్టి విద్యార్థులు ధైర్యంగా తిరిగి పరీక్షకు సిద్ధమవ్వాలన్నారు. మెడికల్ పి.జితోపాటు ఏపీపీఎస్సీ, యూపీఎస్సీ తదితర పోటీ పరీక్షల మీద కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, యువత, తల్లిదండ్రులు వీటి మీద విశ్వాసం కోల్పోయి ప్రమాదకర పరిస్థితులు తలెత్తకముందే వీటిని ప్రక్షాళన చేయాలని గవర్నర్‌కి విజ్ఞప్తి చేశారు.

**పొత్తులపై బీజేపీ, తెలుగుదేశంతో సంప్రదింపులు జరుగుతున్నాయని** ఓ ప్రశ్నకు సమాధానంగా జేపీ తెలిపారు. విభజన, వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించే లోక్‌సత్తా పార్టీ బీజేపీ, తెదేపాలతో ఎలా పొత్తు పెట్టుకుంటుంది అన్నదానిపై జేపీ స్పందిస్తూ, బీజేపీ విభజన రాజకీయాలను మాట్లాడితే ఖచ్చితంగా దూరంగా ఉంటామని, కానీ ఈవేళ దేశమంతా ఒకటే, ఆర్థిక ప్రగతి, ఉపాధి, మంచి పాలన అంశాలతో బీజేపీ ముందుకొస్తోందని అందుకే పొత్తుకు సానుకూలంగా ఉన్నామని తెలిపారు. లోక్‌సత్తాకు 100 మంది అభిమానులుంటే, ఓటు వేస్తే అనే భావనతో 10 మందే ఓటు వేస్తున్నారని, హైదరాబాద్‌లో ఎం.ఐ.ఎంకు, లోక్‌సత్తాకు దాదాపు సమానంగా ఓట్లు వచ్చినా ఎంఐఎంకు 7 సీట్లు, లోక్‌సత్తాకు ఓట్లు విస్తరించి ఉండటం వల్ల 1 సీటు మాత్రమే వచ్చిందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకే పొత్తుల గురించి ఆలోచిస్తున్నామన్నారు. ఇది ఖచ్చితంగా క్రూరమైన సంకటస్థితేనని, బీజేపీ, తెదేపాతో పొత్తు విషయంలో చాలా అప్రమత్తతతో వ్యవహరించాల్సుందని అన్నారు. రెండు రాష్ట్రాల శాసనసభల్లో, పార్లమెంటులో లోక్‌సత్తా అజెండాను వినిపించటం, కొత్త రాజకీయానికి సుస్థిర రూపాన్నివ్వటం తమ లక్ష్యమని, ఆ దిశగానే తమ కార్యాచరణ ఉంటుందన్నారు. లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర, జాతీయ కార్యవర్గం కూడా సమావేశమై లోతుగా చర్చించాక ఈ నిర్ణయాన్ని ఖరారు చేశామన్నారు.

యూపీయే ప్రభుత్వం వ్యవహరించిన తప్పుడు విధానాల వల్ల గత పదేళ్లుగా మనదేశం ఉపాధి కల్పనలో తీవ్రంగా నష్టపోయిందని, ఏటా 1 కోటి ఉద్యోగాలు సృష్టించాల్సిన సమయంలో 1 లక్ష కూడా కల్పించలేకపోయిందని అన్నారు. ఈ విషయంలో మనకంటే ముందున్న చైనా గత ఇరవై ఏళ్లలో 20 కోట్ల ఉద్యోగాలను సృష్టించిందని, ఆదాయాల పెరుగుదలతో చైనా వదిలేసిన దిగువస్థాయి ఉత్పత్తిరంగాన్ని మనం అందుకుని యువతకు ఉపాధిని కల్పించాల్సుందన్నారు. గోతులు తవ్వి పూడ్చటం గొప్ప ఉపాధి కల్పనగా చిత్రీకరిస్తూ యంత్రాలను వ్యతిరేంచే లడ్డాయిట్ రాజకీయాలను వామపక్షాలు అనుసరిస్తుండటం వల్లే వాటితో పొత్తులకు దూరంగా ఉందన్నారు.

మంచి మనసు, అధికారం మార్గమే, లక్ష్యం దేశంలో మార్పు - ఈ భావనలతో కళాకారులు, క్రీడాకారులు, సమాజాన్ని ప్రభావితం చేయగలిగిన ఎవరైనా రాజకీయాలలోకి రావటం అవసరమని లోక్‌సత్తా తొలినుంచీ చెబుతోందని, **ఈ బాటలో ఉన్నారని విశ్వసిస్తున్నందునే పవన్ కళ్యాణ్‌ను స్వాగతిస్తున్నామని జేపీ తెలిపారు.**

**కూకట్‌పల్లి శాసనసభ్యుడిగా తనకు వచ్చిన నిధులలో ఇరవైశాతం కూడా ఖర్చు చేయలేదని మీడియాలో వచ్చిన వార్త పట్ల జేపీ తీవ్ర నిరసన** తెలిపారు. కనీసం వాస్తవాలను నిగ్గుతేల్చుకోకుండా, వివరణ అడగకుండా రాజకీయం పట్ల ద్వేషం పెంచేలా రాసే ఇలాంటి వార్తల వల్ల సమాజానికి నష్టం ఇంకా పెరుగుతుందని జేపీ అన్నారు. తన హయాంలో ఇప్పటివరకూ కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి రికార్డుస్థాయిలో రూ. 1573 కోట్లు కేటాయింపులు జరిగాయని, వీటిలో రూ.956 కోట్ల మేర అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, కొన్ని తుదిదశలో ఉన్నాయని జేపీ తెలిపారు. రూ.56 కోట్లు నీటి సరఫరా పైపు నిర్మాణానికి, ఇంకో రూ.617 కోట్లు నర్సపూర్ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్, 220 కె.వి సబ్‌స్టేషన్ తదితర నిర్మాణాల కోసం మంజూరయ్యాయని తెలిపారు. కూకట్‌పల్లిలో ఎన్నికల కోడ్ అమలు ముందు వరకూ వచ్చిన రూ.3 కోట్ల ఎమ్మెల్యే నిధులకు అదనంగా రూ.17 లక్షలు కూడా తాను సాధించి వివిధ పనులకు కేటాయింపులు చేశానని, అయితే అవేవీ తీసుకోకుండా కేవలం కమ్యూనిటీ హాళ్లకు సంబంధించిన వివరాలకే పరిమితమై వార్త రాశారన్నారు. తాను శాసనసభ్యునిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు కూకట్‌పల్లికి 80లక్షల గ్యాలన్ల మంచినీరు వస్తుంటే, ఇప్పుడు అది 125శాతం మేర, అంటే 1 కోటీ 80 లక్షల గ్యాలన్లకు పెరిగిందన్నారు. సుమారు 4,000 మందికి శిక్షణ, ఉపాధి అందించామన్నారు. పారిశుద్ధ్య పనివారికి దోపిడీకి అవకాశం లేకుండా అందరికీ బ్యాంక్ అకౌంట్లు ఏర్పాటుచేసి జీవన భద్రత కల్పించామని, ఇప్పుడు ఇదే విధానాన్ని గ్రేటర్ హైదరాబాద్ మొత్తం అమలు చేయటం వల్ల 25,000-30,000 మంది పారిశుద్ధ్య కార్మికులు లాభపడుతున్నారన్నారు.

ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర నేతలపై సమీక్షలు రాసే ముందు వాస్తవాల్ని వివరంగా తెలుసుకుని విశ్లేషించుకుని రాయాలని, రాజకీయాలను ఇంకా ఎలా మెరుగుపరచాలా అనే ఆలోచనను ప్రజలలో పెంచాలని జయప్రకాష్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో లోక్‌సత్తా పార్టీ నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ డి.వి.వి.ఎస్ వర్మ, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బండారు రామ్మోహనరావు, ఉపాధ్యక్షుడు వై.డి రామారావు పాల్గొన్నారు. ★

# రెండు రాష్ట్రాల్లో యువత భవిష్యత్తును నాశనం చేసేలా రుణమాఫీల్ని ప్రకటిస్తున్నారు: జేపీ హెచ్చరిక

ఈవేళ తెలుగునాట రెండు రాష్ట్రాలు ఏర్పడుతున్న తరుణంలో అస్తవ్యస్థ పరిస్థితులను సరిచేసే నూతన విధానాలను అనుసరించాల్సిందిపోయి ఓట్ల కోసం యువత భవిష్యత్తును తగలేసేలా రుణమాఫీలు వంటి బూటకపు రాయితీలతో తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్ర సమితి ఉన్న వనరుల్ని నాశనం చేస్తున్నాయని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ధ్వజమెత్తారు. నిన్న తెరాస అధ్యక్షుడు కె.చంద్రశేఖర రావు రూ.1లక్ష రుణమాఫీ ప్రకటించారు, అంతకుముందు తెదేపా అధ్యక్షుడు ఎన్. చంద్రబాబు నాయుడు రైతుల రుణాలన్నిటినీ మాఫీ చేస్తానన్నారు, ఈ మధ్యలో వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాఫీలు చేస్తామన్నారు, యువత జీవితాల్ని దెబ్బతీసేలా ఇలా ప్రజాధనాన్ని తగలేసే అధికారం ఎవరిచ్చారండీ మీకు అని ప్రశ్నించారు. సుమారు ఐదేళ్ల క్రితం కూడా రూ.65,000 కోట్ల రుణమాఫీ చేశారని, నిజంగా సమస్య దాని వల్లే పరిష్కారమైతే మళ్లీ ఎందుకు రుణ మాఫీ చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. ఇది రైతుల్ని దోచుకోవటానికి తప్ప వారికి ఎటువంటి మేలూ చేయదన్నారు. లోక్‌సత్తా రైతు పక్షపాతి అని, ధాన్యం మీద ఆంక్షలు తొలగించటం వల్ల కేవలం ఒక్క సీజన్‌లో రాష్ట్ర రైతులకు రూ.3600 కోట్లు లాభాన్ని సాధించి పెట్టిందని, రైతులకు మేలు చేయాలంటే సకాలంలో రుణాలు చెల్లించినవారికి రాయితీలు, అదనపు ఆర్థికసాయం, లాభసాటి ధర వచ్చేందుకు శీతల గిడ్డంగులు, మార్కెట్‌యార్డుల ప్రక్షాళన, స్వేచ్ఛా మార్కెటింగ్ వంటి విధానాల ద్వారా జరుగుతుంది తప్ప రుణాలు ఎగ్గొట్టండి అని చెప్పటం వల్ల కాదని, దీనివల్ల వారికి తిరిగి రుణాలు కూడా రాని ప్రమాదకర పరిస్థితి తలెత్తుతుందని అన్నారు. లోక్‌సత్తా పోరాటం వల్లనే ఈ ఏడాది 2 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల ఎగుమతితో భారత్ ప్రపంచంలో మొదటి స్థానంలో వుందని, అందువల్ల రైతులకు ధరలు లభించే ఏర్పాటు జరిగిందని జేపీ గుర్తుచేశారు.

లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యాలయంలో జయప్రకాష్ నారాయణ్ మీడియాతో మాట్లాడుతూ... రెండు రాష్ట్రాల అభివృద్ధికీ ఎంతో కీలకమైన పెట్టుబడులు రావాలంటే బ్యాంకు రుణాలు కీలకమని, ఈ రుణమాఫీల పథకాల వల్ల తెలుగుగడ్డ మీద రుణాలివ్వకూడదని రిజర్వు బ్యాంకు ప్రకటించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీనివల్ల వ్యవసాయం, పరిశ్రమలు, సేవలరంగం అన్నీ దెబ్బతింటాయన్నారు. ఓటు బ్యాంకు రుణమాఫీలపై రిజర్వు బ్యాంకుకి, కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాస్తామన్నారు. బ్యాంకుల్లో ఉండేవి ప్రజలు దాచుకున్న డబ్బేనని, ఇలా బ్యాంకుల్లో ఉన్న సుమారు రూ.1 కోటి కోట్ల రూపాయలైతే, ప్రభుత్వం వద్ద జీతభత్యాలు, ఇతరత్రా వ్యయం పోగా రూ.1లక్ష కోట్లు దాకా ఉంటుందని, ఎలా బ్యాంకుల నష్టాన్ని ప్రభుత్వాలు పూడ్చగలుగుతాయో చెప్పాలని అన్నారు.

ఓట్లు తెచ్చే మాఫీ, తాయిలాల పథకాల కోసం డబ్బులు పందేరం చేస్తున్నారు తప్ప హైదరాబాద్‌లో నాలాలు, మురుగునీటి వ్యవస్థ, ఇతర మౌలిక సదుపాయాల కోసం మాత్రం రూ.7,000 కోట్లు ఇమ్మంటే మాత్రం మొండి చెయ్యి చూపుతున్నారని జేపీ అన్నారు. పందేరం చేస్తే తాము, తమ బామ్మర్ది, కొడుకు, కూతురు, అల్లుడు, అమ్మ, చెల్లి ఇలా ఎవరోకరు అధికారంలోకి వస్తారనే దుర్మార్గపు రాజకీయ లక్ష్యంతోనే ఒకర్ని మించి ఒకరు వనరుల్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రజల భవిష్యత్తుని తాకట్టు పెట్టకుండా ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తూ విద్య, ఉపాధి, వస్తూత్పత్తి, లాభసాటి వ్యయసాయ రంగాలలో పెట్టుబడి పెట్టే విధానాలు ఇప్పుడు రాష్ట్రానికి,దేశానికి అవసరమని, ఈ మార్గంలో వచ్చే పదేళ్లలో కనీసం 10కోట్ల ఉద్యోగాలు సృష్టించకపోతే ఇక భారతదేశం నరకంగా మారుతుందని అన్నారు. ఇరవయ్యేళ్ల క్రితం దాదాపు మనతో సమానంగా ఉన్న చైనా ఈ వ్యవధిలో 25 కోట్ల ఉద్యోగాలను కల్పించిందని, వారిలో పనిచేసే జనాభా తగ్గుతూ ఖరీదైన ఉద్యోగాలవైపు మళ్లుతున్నందున పనిచేసే జనాభా రికార్డుస్థాయిలో పెరుగుతున్న దేశంగా మనం ఉత్పత్తిరంగంలో చైనా విడిచిపెట్టిన ఉపాధి అవకాశాలను అందుకోవాలన్నారు. యువతకు ఉపాధి కల్పించేలా వచ్చేపదేళ్లలో కనీసం ఇప్పుడున్న ఆర్థికవ్యవస్థను

కనీసం నాలుగైదు రెట్లు పెంచాలన్నారు. భారతదేశం ఆర్థికంగా నిలబడి బలమైన దేశంగా ఎదగాలో లేక ఇప్పుడున్నట్టే అరకొర జీవితాలతో కులం,మతం,ప్రాంతం అంటూ నిత్యం ఘర్షణలతో కొనసాగాలో తేల్చుకోవాలన్నారు. రేపటి బిడ్డల భవిష్యత్తు కోసం సంయమనాన్ని, బాధ్యతను పాటించాలని అన్నిపార్టీలనూ కోరారు.

**దేశ ప్రయోజనాల కోసం, లోక్‌సత్తా విధానాల విస్తరణ కోసమే పొత్తు, జాప్యం జరిగితే రెండో జాబితా విడుదల చేస్తాం**

సాంప్రదాయ రాజకీయానికి, యువత భవిష్యత్తుకి మధ్య సవాలుగా ఉన్న ఈ చారిత్రక సంధి దశలో అభివృద్ధి, ఉపాధి, మంచి పరిపాలన లక్ష్యాలను ప్రకటిస్తున్నందునే జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీతో కలిసి ఎన్నికలలోకి వెళ్లాలనుకున్నామని జేపీ తెలిపారు. వంశపారంపర్య పాలన, యువత భవిష్యత్తును దెబ్బతీసే జనాకర్షక విధానాలను వీడి నేర, అవినీతి నేతలను వదిలించుకుంటే తెలుగుదేశంతోనూ కలిసిపనిచేస్తామన్నారు. యూపీయే, ఎన్డీయే రెండు ప్రభుత్వాలతోనూ తాము దేశప్రయోజనాల కోసం కలిసి పనిచేశామని, అయితే యువతకు ఉపాధిని అందించే ఒక సువర్ణావకాశాన్ని యూపీయే జారవిడుచుకుందని, ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. దేశ ప్రయోజనాలను పరిరక్షించటానికే తప్ప తాకట్టు పెట్టటానికి తాము పొత్తులు పెట్టుకోవటం లేదని, ఎందుకు పొత్తులు పెట్టుకుంటున్నామో ప్రజలకు వివరించాల్సి ఉందని జేపీ స్పష్టంచేశారు. గతంలో వచ్చిన ఓట్లు, విధానాలు, విశ్వసనీయత తదితర అంశాల ప్రాతిపదికన సీట్ల కేటాయింపు ఉండాలని, లోక్‌సత్తాకున్న నిర్దిష్ట విధానాలు, నిజాయతీని కాపాడుకుని బలంగా తీసుకెళ్లేందుకే తప్ప అధికారం కోసం తమ ఆరాటం కాదన్నారు. పొత్తుల విషయంలో జాప్యం జరుగుతోందని, ఇలాగే కొనసాగితే ఇప్పటికే 25 మంది అభ్యర్థులతో ప్రకటించిన అసెంబ్లీ జాబితాతోపాటు మరో 20-25మందితో రెండో జాబితాను ప్రకటిస్తామన్నారు.

**కొత్త రాజకీయానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానం, లోక్‌సత్తా పార్టీ యాప్స్ విడుదల**

రెండు క్లిక్‌లతో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, విరాళాలు, విధానాలు సహా లోక్‌సత్తా గురించి అన్ని వివరాలనూ తెలియచెప్పేలా, వలంటీర్లుగా పనిచేసేవారు ఎలా భాగస్వాములవ్వాలో తెలియచెప్పేలా స్మార్ట్ ఫోన్లలో ఆండ్రాయిడ్ అప్లికేషన్లను జేపీ అంతకుముందు విడుదల చేశారు. కొత్త తరానికి కొత్త రాజకీయంతో వచ్చిన లోక్‌సత్తా పార్టీ, యువతను రాజకీయాలలో భాగస్వాముల్ని చేయటం కోసం దేశంలోనే తొలిసారిగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించిందని, వెబ్‌సైట్‌ను, పార్టీ నిధుల సేకరణ వివరాలను బహిరంగపరిచిన తొలిపార్టీ భారత్‌లో లోక్‌సత్తాయేనని అన్నారు. ట్విట్టర్, ఇతర సామాజిక మాధ్యమాలలో నిర్మాణాత్మక రాజకీయ చర్చ జరుగుతున్నది లోక్‌సత్తా వేదికల్లోనేన్నారు. రిటైల్ రంగంలోకి ప్రత్యక్ష పెట్టుబడులు, స్వలింగ సంపర్కుల హక్కులు, వ్యవసాయంలో స్వేచ్ఛా మార్కెట్, ఆహార భద్రతాచట్టం, రాష్ట్ర విభజన ఇలా వివాదాస్పద అంశాలపై హేతుబద్ధమైన, అందరి ప్రయోజనాలనూ సమన్వయం చేసే విధానాలను లోక్‌సత్తా మాత్రమే ఈ వేదికల్లో వివరిస్తోందన్నారు. ఎన్నికల ప్రచారంలో వలంటీర్లుగా పాల్గొనాలని **win.loksatta.org** వెబ్‌సైట్ ద్వారా లోక్‌సత్తా ఇచ్చిన పిలుపునకు ఇప్పటివరకూ 14,000మంది విద్యార్థులు, యువత నమోదుచేసుకున్నారని, వీరిలో ఎక్కువమంది హైదరాబాద్ నుంచి ఉన్నారని తెలిపారు. ప్రజల్ని హింస పెట్టి కృత్రిమంగా ర్యాలీలు, సభలు నిర్వహించి ఆర్భాటంగా ప్రచారం చేసుకునే కృత్రిమ, వ్యాపార రాజకీయం స్థానంలో, ప్రజలు స్వచ్ఛందంగా, త్యాగ, సేవాభావంతో రాజకీయాలలో భాగస్వాములయ్యేలా చేయటమే ఈ టెక్నాలజీ వినియోగం ఉద్దేశమన్నారు. రాబోయే కొన్నేళ్లలో ఇంటర్నెట్ ద్వారా కూడా ఓటు వినియోగాన్ని తీసుకువచ్చేందుకు లోక్‌సత్తా కృషి చేస్తోందని జయప్రకాష్ నారాయణ్ తెలిపారు.

లోక్‌సత్తా పార్టీ ఎల్.బి నగర్, సనత్‌నగర్ అభ్యర్థులు దోసపాటి రాము, శ్రీమతి హైమా ప్రవీణ్ మాట్లాడుతూ, లోక్‌సత్తా మాత్రమే తమ ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చగలదని వేలాదిమంది యువత లోక్‌సత్తాలో చేరుతున్నారని వివరించారు.

స్మార్ట్ ఫోన్లు వేగంగా విస్తరిస్తున్నందున యువతను చేరుకోవటానికి, వారితో కలిసిపనిచేయటానికి, కొత్త రాజకీయంలో వారిని భాగస్వాముల్ని చేయటానికి ఈ అప్లికేషన్స్ ఎంతో ఉపయోగపడతాయని లోక్‌సత్తా పార్టీకి యాప్స్‌ని అభివృద్ధి చేసిన చందు పసుమర్తి తెలిపారు.

లోక్‌సత్తా పార్టీ నేత డి.వి.వి.ఎస్ వర్మ కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ★

# 2014 ఎన్నికల్లో సరైన బహిరంగ చర్చలుండాలి

- నక్క సంజీవ్ కుమార్ గౌడ్

2014 ఎన్నికలు భారతదేశానికి కీలకం, తెలుగు వారికి అత్యంత కీలకం. రాష్ట్ర విభజన నేపథ్యం, పార్టీల మేనిఫెస్టోలు, ఎన్నికలలో పొత్తులు అంశాలపై నిజాయతీగా ఆలోచించి, ఏ పార్టీ ఏం చేసిందో ఆలోచించి ఓటు వేయకపోతే గత ఐదేళ్లపాటు తెలుగువారు పడ్డ ఆవేదనకు అర్థమే ఉండదు. కఠిన అనుభవాల నుంచి కూడా పాఠాలు నేర్చుకోలేని చైతన్యరాహిత్య దశలోనే ఉంటే భవిష్యత్తులో మనం చెల్లించాల్సిన మూల్యం కూడా భారీగానే ఉంటుంది. రాష్ట్ర విభజనేమీ ఉపద్రవం కాదు, దానివల్ల అద్భుతాలు కూడా జరగవు. అది కేవలం ప్రజల ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుంటూ చేయాల్సిన రాజకీయ నిర్ణయం. కానీ దాన్నో ఓటు బ్యాంకు అంశంగా మార్చేందుకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలూ ప్రజల మధ్య చిచ్చుపెట్టాయి. కానీ తెలుగువారి మధ్య సామరస్యత దెబ్బతింటే భవిష్యత్తులో చాలా నష్టపోతామని లోక్‌సత్తా పదేపదే చెప్పినా ఉద్రేక వాతావరణంలో పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు. తెలంగాణ, రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంత ప్రజాప్రతినిధుల్ని, ప్రజాసంఘాల నేతల్ని కూర్చోబెట్టి వాస్తవాల్ని, గణాంకాల్ని బైటపెట్టి చర్చల ద్వారా సమగ్ర, సామరస్య పరిష్కారాన్ని తెలంగాణ అంశానికి తీసుకొద్దామని లోక్‌సత్తా చేసిన ప్రయత్నానికి కేంద్ర ప్రభుత్వం, ఏ ప్రధాన పార్టీ సహకరించలేదు. చివరికి తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల మధ్య రాష్ట్ర విభజన జరిగింది.

రాష్ట్ర విభజన సమయంలో రెండు రాష్ట్రాలూ ఆర్థికంగా నష్టపోకుండా హైదరాబాద్ ఆదాయం పూర్తిగా తెలంగాణకు, రాయలసీమ, కోస్తాంధ్రకు అదనపు ఏర్పాట్లు, ప్రత్యేక ప్రతిపత్తి, ప్యాకేజీ, మౌలిక వసతుల ఏర్పాటు వంటివి లభించాయంటే అందుకు లోక్‌సత్తా లేవనెత్తిన చర్చ వల్లే. కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలలో, హైదరాబాద్‌లో ఆదాయవ్యయాలు, ఏ ప్రాంతానికి ఎంత లోటు లేదా మిగులు ఉంటుంది అని బైటపెట్టింది లోక్‌సత్తా. పరిపాలన అంటే ముందుగా డబ్బులు. అవి లేకుండా సెంటిమెంట్‌లతో బతుకులు నడవవు. కాబట్టి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూనే ఆర్థికంగా సమస్య లేకుండా ఎలా చేయాలి అనే దానిమీద లోక్‌సత్తా దృష్టి పెట్టి జనవరి 18, 2014న అసెంబ్లీలో లోక్‌సత్తా ఒక పరిష్కారాన్ని వెలువరించింది. లోక్‌సత్తా సవరణల ప్రాతిపదికనే కేంద్ర ప్రభుత్వం, జాతీయస్థాయిలో ప్రధాన ప్రతిపక్షం బీజేపీ చివరకు తెలంగాణతో పాటు ప్రధానంగా సీమాంధ్రకు నిర్దిష్ట సహాయాల్ని ప్రకటించింది. ఇంకా చేయవలసింది చాలా ఉన్నా, తెలుగు వారి ఆర్థిక భవిష్యత్తుకి ఒక పటిష్ట పునాదిని ఏర్పరచటంలో లోక్‌సత్తా వాదనలు, సవరణలు ఎంతో ఉపయోగపడ్డాయి. రాష్ట్ర విభజనపై కాంగ్రెస్, తెలుగుదేశం, బీజేపీ, వైఎస్సార్ సీపీ, టీఆర్ఎస్ తదితర పార్టీలు చట్టసభల్లో గనక సమగ్రంగా చర్చించి ఉంటే తెలంగాణకు, సీమాంధ్రకు కూడా ఇంకా మేలు జరిగేది.

అంశాల మీద పరస్పర గౌరవంతో కూడిన లోతైన చర్చను మనం ప్రోత్సహించకపోవటం వల్ల రాష్ట్ర విభజన విషయంలో తెలుగువారికి నష్టం జరిగిందనటంలో సందేహం లేదు. ఇంత జరిగినా ఇంకా ప్రధాన పార్టీలు ప్రజల్ని భావోద్రేకాల నుంచి బైటికి రానీయకుండా మభ్యపెట్టే ప్రయత్నాల్ని కొనసాగిస్తున్నాయి. ఎందుకోసం ప్రత్యేక, సమైక్య రాష్ట్ర ఉద్యమాలు, ఆందోళనలు జరిగాయో, వాటి వెనక ప్రజలలో దుష్పరిపాలన, దుష్ట రాజకీయం పట్ల ఉన్న వ్యతిరేకత ఎంత బలమైన కారణంగా ఉందో ఆలోచించకుండా ఇంకా ప్రజల్ని మోసం చేద్దామని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. వాటి మేనిఫెస్టోల్ని చూస్తుంటేనే, ఉచితాలు, తాయిలాల హామీల్ని చూస్తుంటేనే ఈ విషయం అర్థమవుతుంది. అలాగే పొత్తుల విషయంలో అధికారం తప్ప ఎజెండా ప్రాతిపదికనేదే ఆ పార్టీలలో కనిపించటం లేదు. ఏ విధానాల ప్రాతిపదికన, ఎందుకు, ఏ పార్టీతో పొత్తులకు ప్రయత్నిస్తున్నామో పార్టీ సభ్యులకు, ప్రజలకు 'రాజకీయం సంస్కరణ– క్రూరమైన సంకటం' పేరుతో బహిరంగ లేఖ ద్వారా వివరించింది లోక్‌సత్తా పార్టీ మాత్రమే.

ఆర్థికంగా, సామాజికంగా, వ్యక్తిగత ఆనందంపరంగా మనను ఎంతో దెబ్బతీసిన రాష్ట్ర విభజన సంక్షోభ అనుభవం

తర్వాతైనా మనం నినాదాలు, గందరగోళాలు, అడ్డుకోవటాలు స్థానంలో మంచి చర్చను ప్రోత్సహించాలి. తెలంగాణ రావటం వల్ల లేదా రాష్ట్రం సమైక్యంగా ఉండటం వల్ల మన జీవితాల్లో ఎటువంటి మార్పు వస్తుందో తెలుసుకుని, అర్థం చేసుకునే అవకాశం మనలో చాలామందికి రాలేదు. అలాగే తెలంగాణ ఏర్పడటం లేదా కలిసుండటం కోసం మనం ఆర్థికంగా లాభనష్టాలేమిటి, ఎటువంటి సర్దుబాట్లు, దిద్దుబాట్లు అవసరం అని కూడా స్పష్టతరాలేదు. 2014 ఎన్నికలలో మనం సరైన అభ్యర్థులకు, పార్టీలకు ఓటు వేసి మంచి పరిపాలనను పొందాలంటే వారి విధానాలను వివరంగా తెలుసుకోవాలి, వాటి వల్ల మన జీవితాల్లో జరిగే మార్పుల్ని అర్థం చేసుకోవాలి. ఈ బహిరంగ చర్చ ప్రమాణాలను పెంచుకోవటం మన రాజకీయాల్ని, తద్వారా మన జీవితాల్ని బాగుచేసుకోవటంలో అత్యంత కీలకం.

రాజకీయ చర్చన్నా, సభలన్నా మిగిలిన పార్టీల మీద దుమ్మెత్తిపోయటం, బూతులు తిట్టటమే గొప్పనుకునే భ్రమ నుంచి మనందరం బైటపడాలి. ఎన్నో కులాలు, మతాలు, ప్రాంతాలు, సంస్కృతులు, సంక్లిష్టతలు ఉన్న మనదేశంలో బహిరంగచర్చ ప్రమాణాలు పెరిగి సరైన విధానాలు ప్రజల ముందుకు రాకపోతే జరిగే నష్టం భారీగా ఉంటుంది. అంశాల మీద సరైన బహిరంగ చర్చలు లేకపోవటం వల్ల గత ఆరేడు దశాబ్దాలుగా జరుగుతున్న నష్టం చాలా. దానికోసం మనం ఎంత ఆలస్యం చేస్తే అంతమందికి మనం చేతులారా నష్టాన్ని కలిగించినవారమవుతాం. కేవలం భావోద్వేగాలతోనో, తెలివితోనో ఆకాంక్షలు నెరవేరవు, అవగాహన, ముందుచూపు కూడా ఉంటేనే ఆకాంక్షలు నెరవేర్చుకోగలుగుతాం. ఇది జరగాలంటే చర్చలు తప్ప మార్గం లేదు.

2014 అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ప్రజలు తమ జీవితాలు గతం కంటే మెరుగ్గా ఉండాలనుకుంటే పార్టీల పొత్తులు, మేనిఫెస్టోలపై వాస్తవాల్ని తెలుసుకోవాలి. అందుకు తగిన చర్చల్ని లోతుగా పరిశీలించాలి. రుణ మాఫీలు, తాయిలాలు, ఇతరత్రా హామీల ఆచరణసాధ్యత ఎంత, వాటి వల్ల చివరికి కలిగే లాభనష్టాలేమిటి, ఏ పొత్తుకు ఏ ప్రాతిపదిక ఉంది జనానికి తెలియాలి. ఇందుకు సరైన మార్గం టెలివిజన్‌లలో పార్టీల మధ్య బహిరంగ చర్చలు. ఎన్నికల సంస్థే ఈ చర్చావేదికల్ని వివిధ స్థాయిల్లో ప్రమాణాలతో నిర్వహించటం మేలు. దీనివల్ల ఎన్నికల వ్యయం తగ్గి నల్లడబ్బు ప్రవేశం రాజకీయాలలో తగ్గించే అవకాశం ఉంటుంది. గందరగోళం, కాలుష్యం లేకుండా ప్రజలకూ వాస్తవాలు ఎక్కువగా తెలుసుకునే అవకాశం కూడా లభిస్తుంది. కోట్లాదిమందిని చేరుకుని ఓటు అడిగేందుకు ప్రయత్నించే క్రమంలో నేతలకు రక్షణ సమస్య కూడా తగ్గి పోలీసులు, ఖజానాపై భారం బాగా తగ్గుతుంది. కొన్ని టీవీ ఛానళ్లు పరిమితంగా ఆ ప్రయత్నం చేస్తున్నా, స్థానికంగా నియోజకవర్గాలలో రోడ్ షోలు వంటివి నిర్వహిస్తున్నా వాటిలో బురద జల్లే కార్యక్రమం ఎక్కువ, ప్రామాణికత తక్కువగా ఉంటోంది.

ఎన్నికల సమయంలో పార్టీల మధ్య జరిగే యుద్ధంలో ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకోకుండా ప్రజల మధ్య విభేదాలు తేవటం లాంటివి చేయకుండా ప్రజలలో ఆలోచన, ప్రజలలో ఐక్యత, ప్రజల జీవితాన్ని మెరుగుపరిచే విధానాలతో సరైన మేనిఫెస్టోలు విడుదల చేసి, నేతలంతా ఒకే వేదికపై బహిరంగ చర్చలు జరపాలి. ఈ చర్చలు అంశాలవారీగా జరపాలి. పొత్తులుంటే వాటిపై వివరించి చెప్పాలి. ఇలా జరిగే చర్చను మనదేశంలోని ప్రతి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయాలి. మర్నాడు పత్రికల్లో విశ్లేషణలతో సహా ప్రచురించాలి.

వాస్తవానికి ఇందుకోసమే రాజకీయ పార్టీలన్నిటికీ టీవీ ఛానళ్లలో కొంత సమయం కేటాయించాలని చట్టం వచ్చినా నిబంధనలు రూపొందించకపోవటం వల్ల ఇంకా ఆచరణలోకి రాలేదు. కార్పొరేట్ శక్తుల చేతిలో ఉన్న పెద్ద మీడియా సంస్థల దయాదాక్షిణ్యాల మీద వనరులు లేని పార్టీలు ఆధారపడాల్సి వస్తోంది. ఈ చట్టాన్ని తక్షణం అమల్లోకి తేవటంతోపాటు అమెరికాలోలాగా టెలివిజన్లలో బహిరంగ చర్చల్ని నిర్వహించాలి. అమెరికాలో కొందరు మహిళా సామాజికవేత్తలు ఈ తరహా ప్రతిపాదనను 1950లలో చేయాలని మీడియాని పిలిచినప్పుడు ఇద్దరంటే ఇద్దరే రిపోర్టర్లు వచ్చారట. అయితేనే పట్టువదలకుండా ఆ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లారు. క్రమంగా 1960లలో నామమాత్రంగా చర్చ మొదలైంది. చివరికి 1976 నుంచి, అంటే ప్రతిపాదన చేసిన సుమారు 26 ఏళ్ల తర్వాత ఇది ఒక కీలక ఎన్నికల కార్యక్రమంగా, సంప్రదాయంగా మారి అమెరికన్లను ఎంతో ప్రభావితం చేస్తోంది. ఆ చర్చ ఆధారంగానే చాలా సందర్భాల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు నిర్ణయమవుతాయంటే ఆశ్చర్యపోనక్కర్లేదు.

జాతీయస్థాయిలో కూడా మనం ఎంతో సంక్షోభంలో ఉన్నాం. ఏడాదికి 1 కోటి ఉద్యోగాలు రావాల్సిన సమయంలో 1 లక్ష కూడా రాకుండా చేసి యూపీయే ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థని భ్రష్టుపట్టించింది. రాజ్యాంగ సంస్థల్ని, ఫెడరల్ వ్యవస్థని కుంగదీసింది. అవినీతి విశృంఖలైమైంది. అరాచకత్వం రాజకీయంగా చెలామణి అవుతూ దేశ సమగ్రతకు ప్రమాదకరంగా మారుతోంది. బీజేపీ విధానాలు ఒకొంత ఆశాజనకంగా ఉన్నా అవి నరేంద్రమోడీ చుట్టూ తిరుగుతున్నాయి. ఈ మధ్యనే కొత్త రాజకీయం అంటూ వచ్చి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో గొప్ప ఫలితాల్ని సాధించి పరిపాలిస్తే ఎక్కడ డొల్లతనం బైటపడుతుందోనని 50రోజులలోపే రాజీనామా చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ తీరు ఎంతో అపరిపక్వంగా కొనసాగుతోంది. ఆమ్ ఆద్మీ విధానాలపై చర్చ చేసి నిగ్గు తేల్చుకోకుండా కేవలం కాంగ్రెస్, బీజేపీ పట్ల వ్యతిరేకతతో ఓట్లు వేసినందుకు ఢిల్లీ ఓటర్లు ఇప్పటికే మూల్యం చెల్లించారు.

సోనియా, రాహుల్ రాజకీయం, మోడీ అభివృద్ధి నమూనా, కమ్యూనిస్టులు తదితరులు, ప్రాంతీయ పార్టీలు, ప్రెషర్‌గ్రూప్‌గా ఉన్న జనసేన వంటివి చెప్పే విధానాలలో నిజానిజాలేంటో, ఎంతో తేలి, లోక్‌సభ ఎన్నికలలో దేశానికి దిశానిర్దేశం చేసే రకంగా ఎజెండా ఎన్నికలలోకి ప్రవేశించాలంటే బహిరంగ చర్చల్ని నిర్వహించాలి. కేంద్రం నుంచి పెద్దఎత్తున రాష్ట్రాలకు వస్తున్న నిధులలో కొంతభాగాన్ని నేరుగా స్థానిక ప్రభుత్వాలకు తీసుకెళ్లటం వంటి మార్పులు రావాలంటే జాతీయస్థాయి రాజకీయంలో కూడా మనం మార్పు తేవాలి.

నాణ్యమైన విద్య, ఆరోగ్యం, యువతకు ఉపాధి, అవినీతి అంతం, మద్య నియంత్రణ, మహిళలకు రక్షణ, చట్టబద్ధ పాలన, రైతులకు లాభసాటి ధర, స్థానికంగా మంచినీరు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో పౌరులకు గ్యారంటీగా పని జరిగే ఏర్పాటు్ల వంటివి సాధించుకుని మన జీవితాలను మెరుగుపరుచుకునేలా రాష్ట్ర, జాతీయ ప్రభుత్వాలను ప్రభావితం చేయటానికి ఇది ఎంతో కీలక సందర్భం. సరైన దిశలో ఈ లోతైన చర్చ లేకపోవటం వల్లే ఇన్నేళ్లూ మనం వీటి కోసం ఓటు వేయకుండా తాత్కాలిక తాయిలాల ఉచ్చులో కొట్టుమిట్టాడుతున్నాం, రాజకీయాల్ని ద్వేషిస్తూ నష్టపోతున్నాం.

గతంలో ఓ యాభైఅరవై ఏళ్లకు వచ్చే మార్పులు ఇప్పుడు కేవలం ఐదారేళ్లలో వచ్చేస్తున్నాయి. అందువల్ల పార్టీలు, నేతలు, వారి కుటుంబాల గురించి ఆలోచించటం మానేసి, పార్టీలు సృష్టించిన ద్వేషం, వివశత్వం నుంచి బైటపడి, వాటి మేనిఫెస్టోల్ని/విధానాల్ని, వాటిని సాధించేందుకు అనుసరిస్తున్న పద్ధతుల్ని, టేప్ రికార్డు నేతలకి – ట్రాక్ రికార్డు నేతలకి మధ్య తేడా తెలుసుకుని ఓటు వేద్దాం. మనం అనుభవించిన ఆవేదనల్ని, అవమానాల్ని, భయాందోళనల్ని మన జీవితాల్లో మంచి మార్పు తెచ్చే విధంగా, మన ఆకాంక్షలు నెరవేరేవిధంగా మలుచుకోవాలంటే వాస్తవాల్ని తెలుసుకుని ఓటు వేస్తు అనే భ్రమల నుంచి బైటపడి సరైన ఎజెండా ఉన్న పార్టీకి ఓటు వేయటమొక్కటే తెలుగు ప్రజల ముందున్న ఏకైక పరిష్కారం. 2014 ఎన్నికలతో మొదలుపెట్టి ఈ మంచి ప్రమాణాల బహిరంగ చర్చను ఒక రాజకీయ సంస్కృతిగా అన్ని అంచెల్లో మన జీవితంలో భాగంగా మార్చుకుందాం. ★


# లోక్‌సత్తా పార్టీ

## ఆంధ్రప్రదేశ్ శాఖ – గుంటూరు

**చిరునామా :**

లోక్‌సత్తా పార్టీ
ఆంధ్రప్రదేశ్ కేంద్ర కార్యాలయం
4-2-17 చంద్రమౌళినగర్
రిలయన్స్ ఫ్రెష్ పక్కవీధి
గుంటూరు – 522 002

ఫోన్ నంబర్లు
98660 74023
94405 35034
99086 05558

A/C No : 62336988065
Rtgs Code: SBHY0021153
SBH- SyamalaNagar Branch, Guntur

## కూకట్‌పల్లి అభివృద్ధికి లోక్‌సత్తా చేసిందే రికార్డు

# అంకెల్ని, వివరాల్ని విడుదల చేసిన జేపీ

కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యుడిగా తనకు వచ్చిన నిధులకు హైదరాబాద్ జలమండలి నుంచి మ్యాచింగ్ గ్రాంట్లు కూడా సాధించి మొత్తం నిధుల్ని కేటాయింపులు చేసినా, అందులో చాలావరకూ పనులు పూర్తయి, మిగిలినవి అమలు దశలో ఉన్నా నిధుల్లో కేవలం ఇరవై శాతం మాత్రమే ఖర్చుచేసినట్లు మీడియాలో వార్తలు రావటం పట్ల లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే డా॥ జయప్రకాష్ నారాయణ్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దీని మీద మరోమారు ఆయన స్పష్టమైన వివరణను ఇచ్చారు. వాస్తవాల్ని నిగ్గుతేల్చుకోవాలి తప్ప రాజకీయం పట్ల ద్వేషం పెంచేలా వచ్చే వార్తల పట్ల తొందరపాటుతనంతో స్పందించవద్దని, మంచి రాజకీయం చేయటాన్ని మరింత కష్టతరం చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటివరకూ చేసిన వ్యయం, చేపట్టిన పనులు, పూర్తయినవి, అమలుదశలో ఉన్నవి, నియోజక అభివృద్ధి నిధుల వినియోగంపై సమగ్ర వివరాలను జయప్రకాష్ నారాయణ్ మీడియాకు విడుదల చేశారు.**

తన హయాంలో ఇప్పటివరకూ కూకట్‌పల్లి నియోజకవర్గ రికార్డుస్థాయిలో రూ. 1573 కోట్లు కేటాయింపులు జరిగాయని, వీటిలో రూ.956 కోట్ల మేర అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, కొన్ని తుదిదశలో ఉన్నాయని జేపీ తెలిపారు. రూ.56 కోట్లు నీటి సరఫరా పైపు నిర్మాణానికి, ఇంకో రూ.617 కోట్లు నర్సపూర్ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్, 220 కె.వి సబ్‌స్టేషన్ తదితర నిర్మాణాల కోసం మంజూరయ్యాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 74 అదనపు గదుల్ని కట్టించామని, ఆడపిల్లలకు ఇబ్బందులను తొలగించటం కోసం స్థలం ఉన్న ప్రతి స్కూల్‌లో నీటి సదుపాయంతో కూడిన టాయిలెట్లు కట్టించామన్నారు. సుమారు 400కిపైగా సార్లు నియోజకవర్గాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, సమీక్షలకు మరెన్నో రోజులు వెచ్చించి అభివృద్ధికి అవినీతికి ఆస్కారం లేకుండా, భూ కబ్జాలు లేకుండా, చెరువులను పరిరక్షించే ఏర్పాట్లు చేసి కూకట్‌పల్లిని అభివృద్ధికి పార్టీలకీతంగా, ప్రజల్ని భాగస్వాముల్ని చేస్తూ పటిష్ట పునాది వేశానన్నారు.

అలాగే నియోజకవర్గ అభివృద్ధి నిధులకు సంబంధించి, కూకట్‌పల్లిలో ఎన్నికల కోడ్ అమలు ముందు వరకూ వచ్చిన రూ.3 కోట్ల ఎమ్మెల్యే నిధులకు అదనంగా కూడా సాధించి, మొత్తం రూ.5.47 కోట్లు వివిధ పనులకు కేటాయింపులు చేశానని జేపీ తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం రూ. 220.98 లక్షలు కేటాయించగా, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ పరిధిలో రూ. 326.86 లక్షలు కేటాయించామని, ఇందులో రూ. 3.45కోట్ల పనులు పూర్తికాగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. అయితే అవేవీ లేకుండా కేవలం కమ్యూనిటీ హాళ్లకు సంబంధించిన వివరాలకే పరిమితమై వార్తలు వచ్చాయన్నారు. ఈ హాళ్ల నిర్మాణం కూడా భూసేకరణసమస్యల వల్లే పెండింగ్‌లో ఉందన్నారు.

## ఆదర్శ నియోజకవర్గంగా కూకట్‌పల్లి

### రూ.93.71 లక్షల అభివృద్ధి పనుల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జెపి

కూకట్‌పల్లి(వివి): సమస్యలు లేని ఆదర్శవంత మైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి తాను రాజకీయాల కతీతంగా ప్రజల సహకారంతో తీర్చిదిద్దుతున్నానని కూకట్‌పల్లి శాసనసభ్యుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ అన్నారు. కూకట్‌పల్లి సర్కిల్‌లోని మోతినగర్ డివిజన్ లోని వివిధ బస్తీలలో రూ.93.71 లక్షలతో నూతనంగా చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన స్థానిక కౌన్సిలర్ సయ్యద్‌బాబు తో కలిసి వివేకానందనగర్ లో సీసీ రోడ్లు, తులసినగర్‌లో కమ్యూనిటీహాల్, సఫ్దర్‌నగర్ లో సీసీ రోడ్లు, యూసుఫ్‌నగర్ లో సీసీ రోడ్లు, వాటర్‌వర్క్స్ పనులకోసం పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా ప్రజలందరి సహాయ సహకారాల తో సమస్యలను తెలుసుకొని అంచలంచలు గా అన్ని సమస్యలను పరిష్కరించి ఆదర్శవంతమైన, సమస్యలు లేని, మోడల్ నియోజక వర్గంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. నోటరీగల వారందరీ ఇండ్లను రెగ్యులరైజేషన్ చేయించడానికి కృషి చేయ గలనన్నారు. కూకట్‌పల్లి కి 600 కోట్లతో క్రిష్ణా మూడోఫేస్ సపరేట్ పైపులైన్ రానుందన్నారు. అందుకోసం స్థానికులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా జరుగుతున్న వివిద అభివృద్ధి పనులపై స్థానికులు కన్నేసి ఉంచాలన్నారు. ప్రధానంగా నాణ్యమైన పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత స్థానికులదే నన్నారు. ఎలాంటి



సమస్యలున్నా ఫోన్ ద్వారా లేక నేరుగా తన దృష్టికి తీసుకురావాలని తాను ఆ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానన్నారు. వంశీప్రసాద్, శ్రీనివాసన్, సాంబిరెడ్డి, కొండల్‌రెడ్డి, ఓంశంకర్, జీవనలత, గంగాభవానీ, ఖాజ, బి.శ్రీనివాసన్, ప్రసాద్, వాసు, సుబ్రమణ్యం, సర్కిల్‌ఉప కమీషనర్ క్రిష్ణయ్య, వివిధ శాఖల అధికారులు, స్థానికులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

తాను శాసనసభ్యునిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు కూకట్‌పల్లికి 80లక్షల గ్యాలన్ల మంచినీరు వస్తుంటే, ఇప్పుడు అది 125శాతం మేర, అంటే 1 కోటీ 80 లక్షల గ్యాలన్లకు పెరిగిందన్నారు. రాష్ట్రంలోనే రికార్డుస్థాయిలో 34,000 కుటుంబాలకు రేషన్ కార్డులు ఇప్పించామని, సుమారు 4,000 మందికి శిక్షణ, ఉపాధి అందించామన్నారు. పారిశుద్ధ్య పనివారికి దోపిడీకి అవకాశం లేకుండా అందరికీ బ్యాంక్ అకౌంట్లు ఏర్పాటుచేసి జీవన భద్రత కల్పించామని, ఇప్పుడు ఇదే విధానాన్ని గ్రేటర్ హైదరాబాద్ మొత్తం అమలు చేయటం వల్ల 25,000–30,000 మంది పారిశుద్ధ్య కార్మికులు లాభపడుతున్నారన్నారు. కైతలాపూర్, రంగనాయకుని చెరువు వద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయించామని, చెత్త డంపింగ్ కోసం అత్యంత అధునాతన డంపింగ్ యార్డుని ఏర్పాటు చేయించామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, నిర్వహణ కోసం రూ.31 కోట్ల 71 లక్షలు ఖర్చు చేశామని, నాలాల పూడికతీత కోసం 108 పనులు చేపట్టి అన్నింటినీ పూర్తిచేశామని తెలిపారు. మెయిన్‌రోడ్లపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు లింకు రోడ్లను అభివృద్ధి చేశామని, 19 కోట్ల 88 లక్షలతో బి.టి రోడ్లు, 31 కోట్ల 82 లక్షలతో సి.సి రోడ్లు వేయించామన్నారు. అనేక మార్గాలలో రోడ్ల అభివృద్ధితోపాటు వసంతనగర్, మోతీనగర్, ప్రశాంత్‌నగర్‌లో పార్కులను అభివృద్ధి చేశామని, పలు పార్కులలో సౌకర్యాలను మెరుగుపరిచామన్నారు. ఇంకా మిగిలిన విభాగాలకు సంబంధించి కూకట్‌పల్లిలో చేపట్టిన, పూర్తిచేసిన అభివృద్ధి పనుల వివరాలకు **www.kukatpallynow.com** వెబ్‌సైట్‌ను చూడవచ్చన్నారు.

ఓటు వేస్తు అనకుంటూ ఒక్క కూకట్‌పల్లిలోనే గెలిపించినా తెలుగువారి అత్యున్నత వేదికైన రాష్ట్ర శాసనసభ గౌరవాన్ని లోక్‌సత్తా పెంచిందని, మరే పార్టీ చేయనిరీతిలో కులం, మతం, ప్రాంతం, భాష, డబ్బు తదితర వివక్షలేవీ లేకుండా అందరికీ ఎదిగే అవకాశాల్ని అందించిందని, ఈ వాస్తవాల్ని ఎప్పుడైనా, ఎక్కడైనా ధీమాగా నిరూపించుకోగలమని జేపీ అన్నారు. ఇప్పుడున్న వ్యవస్థలో రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చేయని అభివృద్ధిని కూకట్‌పల్లిలో చేసి చూపామని, తమది టేప్ రికార్డు కాదని, ట్రాక్ రికార్డని, వ్యవస్థ మారి లోక్‌సత్తా మార్కు రాజకీయం వస్తే ఇంతకు అనేకరెట్లు అభివృద్ధిని అందిస్తామని జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ★



# ఎన్నికల పొత్తులలో సంశయాలూ...సంకటాలూ !

- డాక్టర్ జయప్రకాష్ నారాయణ్

**19**75వ సంవత్సరం మండువేసవి రోజులవి. పంతొమ్మిదేళ్ళ కుర్రాడిగా గుంటూరు మెడికల్ కాలేజీ హాస్టల్ గదిలో ఉంటూ, అలహాబాద్ కోర్టు కేసులో రాజ్‌నారాయణ్ పక్షాన శాంతిభూషణ్ వినిపిస్తున్న వాదనలను అమితాసక్తితో గమనిస్తుండేవాడ్ని.

అప్పటికి కొన్ని నెలల ముందే అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ రాజీనామా చేశారు. న్యాయ ప్రక్రియను అడ్డుకోవటం, అధికార దుర్వినియోగం ఆరోపణలపై ఆయన పదవి నుంచి తప్పుకున్నారు. ఆ నేరాలన్నీ ఇవ్వాళ్టి తరానికి చాలా చిన్నవిగా కనిపిస్తాయేమో! ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన అమెరికా అధ్యక్షుడు అవమానభారంతో పదవిని కోల్పోవలసి వచ్చింది.

మన దేశంలో ఇందిరాగాంధీని పదవి నుంచి కోర్టు తొలగించింది. రెండు వారాల తర్వాత, జూన్ 25న భారత్ మీద అత్యయిక పరిస్థితిని రుద్దారు. అమెరికాలోలాగే తలెత్తిన పరిస్థితికి ఇక్కడ ప్రతిస్పందన ఇది. అక్కడ అధికారాన్ని కోల్పోతే. ఇక్కడ ఒక దేశం దేశాన్నే జైల్లోకి జైలుగా మార్చారు. ఏమాత్రం భరింపశక్యంగాని నేరమిది. ఒక రాజ్యాంగబద్ధ, స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య దేశంలో ఒక వ్యక్తి ఒకే ఒక్క ఏకపక్ష చర్యతో సార్వభౌములైన ప్రజల హక్కుల్ని కాలరాయటాన్ని చూసి యావత్ దేశం దిగ్భ్రాంతి చెందింది. యువత మనసులో చెప్పలేని ఆరాటం. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ గనక ... మూడవ అంతస్తు బాల్కనీ నుంచి దూకి సామూహిక ఆత్మహత్యకు పాల్పడితే ఈ భయంకర పరిస్థితి మారుతుందని చెప్పివుంటే, మాలో చాలామంది సంతోషంగా దూకేసివుండేవాళ్లం.

ఇందిరాగాంధీయే విలన్ అని మనందరం అనుకునే రోజులవి. ఆమెను అధికారం నుంచి తప్పిస్తే చాలు, మంత్రం వేసినట్టు దేశం అమాంతంగా మారిపోతుందని నమ్మేవాళ్లం. నిజానికి, 1977 మార్చి నెలలో ఢిల్లీలో అధికార మార్పిడి జరిగింది. కానీ గాంధేయ విప్లవం పట్ల ఆరాధన, ఆకర్షణ తగ్గగానే మరీ ఇంత చిన్న మార్పా అనే దిగులే చివరికి మిగిలింది. స్వేచ్ఛను పూర్తిస్థాయిలో పునరుద్ధరించారు. కానీ దేశంలో రావలసిన మిగిలిన అనేక మార్పులలో ఆనాడు సాధించింది మాత్రం దాదాపు శూన్యం.

ఈ పరిణామాలే దేశానికి సంబంధించి నా దార్శనిక దృష్టిని తీర్చిదిద్దాయి. మన వ్యవస్థ ఎలా ఉంది, అసలు ఎలా ఉండాలి గురించి, నివారించదగ్గ క్లేశాలు, వెలికితీయని సామర్థ్యం గురించి నా ఆలోచనను మలిచాయి. ఇవే నన్ను **IAS** లోకి నడిపించాయి. అయితే ఎమర్జెన్సీ కాలానికి సంబంధించి నాలోని కోపావేశాలు, గాయం మాత్రం చల్లారిపోలేదు.

కాలం గడిచేకొద్దీ, మన రాజకీయ, పరిపాలనా సంక్షోభాలకు తేలికైన పరిష్కారాలు లేవని దేశం గుర్తించటం మొదలుపెట్టింది. వ్యవస్థని మార్చటం చిట్కాలతో సాధ్యం కాదని కూడా అర్థమవసాగింది. పెద్ద రాజకీయ పార్టీలకు కొన్ని బలాలున్నప్పటికీ, బలహీనతలే ఎక్కువగా వున్నాయి. నిజానికి దేశంలో ప్రజాస్వామ్య విషవలయానికి వాళ్లు కూడా బలవుతున్నారు.

ఈ వాస్తవాన్ని గుర్తించబట్టే, లోక్‌సత్తా ఎన్‌డీఏ, యూపీఏ రెండు ప్రభుత్వాలతో కలిసి ఏళ్ల పాటు పనిచేసింది. ఈ రాజకీయ భాగస్వామ్యమే ఈ దేశ సంస్కరణల ఎజెండాను పదిహేనేళ్లకు పైగా ముందుకు నడిపించింది. లోక్‌సత్తా సాధించిన ఫలితాలు ముంజేతి కంకణాల్లా కనిపిస్తున్నాయి:

- అభ్యర్థులు తమ నేరచరిత్రను బైటపెట్టాల్సి రావటం, ఇది చివరికి 2003లో చట్టానికి దారితీసింది.
- ఏళ్ల తరబడి నిర్విరామ పోరాటం వల్ల ఓటర్ల నమోదు తేలికవటం, మెరుగుపడటం
- తెహల్కా కుంభకోణం నేపథ్యంలో రాజకీయ పార్టీల నిధుల పారదర్శక సేకరణకు చట్టం
- పార్టీ ఫిరాయింపుల చట్ట నిబంధనల్ని పటిష్టపరచటం

- మంత్రివర్గ పరిమాణాన్ని కుదించటం
- సమాచారహక్కు చట్టం
- 2009లో స్థానిక న్యాయాలయాల చట్టం
- 97వ రాజ్యాంగ సవరణ ద్వారా సహకార సంఘాలకు స్వయంప్రతిపత్తి
- బలమైన లోక్‌పాల్ చట్టం సాధించగలిగాం
- 2G స్పెక్ట్రం లైసెన్సుల్ని రద్దు చేయించగలిగాం. సహజ వనరుల పంపకానికి వేలం పాట అనివార్యమన్న వాదనని గెలిపించగలిగాం
- వ్యవసాయ వాణిజ్యంలో ఆంక్షలు తొలగించి రైతుకు ఆదాయాన్ని పెంచటంలో కీలకపాత్ర వహించాం
- తీరప్రాంతంలో గుత్తాధిపత్యాన్ని అరికట్టగలిగాం

మరికొన్ని సంస్కరణలు సాకారానికి తుది దశలో వున్నాయి. అవి :

- న్యాయప్రమాణాలు, జవాబుదారీతనంపై చట్టం
- ఉన్నత న్యాయమూర్తుల నియామకాల సంఘం ఏర్పాటు కోసం 120వ సవరణ
- సకాలంలో పౌరులకు ప్రభుత్వ సేవలు అందించకపోతే పరిహారం చెల్లించేలా సిటిజన్స్ ఛార్టర్లతో సర్వీస్ గ్యారంటీ చట్టం

ఇటీవల మన రాష్ట్ర విభజన అంశంలో కూడా, అన్ని ప్రాంతాల ప్రజలూ గెలిచేలా పరిష్కారాన్ని సూచించటంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలతో కలిసి పనిచేయటం ద్వారా, మేధో నాయకత్వాన్ని అందించటం ద్వారా లోక్‌సత్తా తన సత్తాను చాటిచెప్పింది. నిజానికి లోక్‌సత్తా ప్రతిపాదించిన రోడ్‌మ్యాపే ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ బిల్లులో పేర్కొన్న సవరణలకు ప్రధాన ప్రాతిపదికగా నిలిచింది. ఈ రోడ్‌మ్యాప్‌కే కాంగ్రెస్, బీజేపీలు మద్దతు ఇచ్చాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ- రెండు రాష్ట్రాల ఆర్థిక భవిష్యత్తుకు పునాది పడింది.

మనదేశం ఆఫ్రికా, యూరపు ఖండాలు కలిపినంత సంక్లిష్ట, వైవిధ్య దేశం. మన ఎన్నికల వ్యవస్థ స్థానికంగా ఓట్లు బాగా పొందే పార్టీలకి అనుకూలమైనది. నియోజకవర్గంలో ఒక ఓటు ఎక్కువయితే గెలుపు, ఒక్క ఓటు తగ్గినా ఓటమి ఉండే ఈ ఎన్నికల వ్యవస్థలో నిజమయిన దీర్ఘకాల మార్పుని కోరే ప్రజాస్వామ్య ఉద్యమాలకి అడుగడుగునా అవరోధాలే. ఇలాంటి ప్రతికూల పరిస్థితులలో ఇతర పార్టీలు కనీస రాజకీయ ప్రమాణాలని పాటించటానికి సిద్ధమయితే వారితో కలిసి పనిచేయటం ద్వారానే జాతి ప్రయోజనాలని సాధించగలమని లోక్‌సత్తా నిరంతరం గుర్తించింది. ప్రజాస్వామ్య సంస్కరణలు, ప్రభుత్వ నిర్వహణలోను, రాజకీయంలోను పౌరుల భాగస్వామ్యం, జీవన ప్రమాణాలని పెంచటం- ఇవి మన లక్ష్యాలు. అందుకోసం సమష్టి కృషి అనివార్యం.

ఈ సమష్టి కృషి వల్లనే కొన్నేళ్ళుగా మనం దేశంలో అనేక సానుకూల మార్పులను సాధించగలిగామని అనుభవం చెబుతోంది. 1996లో చాలామంది యువ, మధ్యతరగతి భారతీయులు ఓటు వేయటం గురించే పట్టించుకునేవారు కారు. ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండటాన్ని గర్వంగా చెప్పుకునేవాళ్లు. కానీ ఈవేళ అన్ని వర్గాల ప్రజలు ఓటు వేయటానికి ఆతురత చూపుతున్నారు. ఆరోజుల్లో సంపన్నవర్గాలు రాజకీయాల్ని తిరస్కరించేవాళ్లు, రాజకీయాలకు దూరంగా ఉండేవాళ్లు. కానీ ఈవేళ విద్యావంతులు, ప్రభావశీలురైన భారతీయులు మంచి రాజకీయాన్ని ఈదేశ భవిష్యత్తుకు అత్యంత కీలకాంశంగా గుర్తిస్తున్నారు, నిర్మాణాత్మక రాజకీయ పాత్రను నిర్వహించటానికి ఉత్సాహం చూపుతున్నారు.

రాజకీయం ఒక పవిత్ర వ్యాసంగమని లోక్‌సత్తా ఎన్నో ఏళ్ళుగా వాదిస్తూ, పదేపదే చెబుతూ వస్తోంది. రాజకీయాల పట్ల, రాజకీయాల్లో భాగస్వామ్యం పట్ల మనం సమాజం ఆలోచనాతీరుని మార్చటంలో లోక్‌సత్తా చాలా కీలకమైన పాత్రను పోషించింది.

రాజకీయ పార్టీలను, నాయకులను లోక్‌సత్తా ఏనాడూ అంటరానివిగా చూడలేదు. పార్టీలు, ప్రభుత్వాలతో ఎంతో హుందాగా, దాపరికం లేకుండా, నిజాయితీగా, లోక్‌సత్తా ప్రమాణాలకు అనుగుణంగా కలిసి పనిచేశాం. మన ప్రజాస్వామ్యాన్ని మరింత మెరుగుపరచడంలో లోక్‌సత్తా ఇన్ని విజయాలు సాధించగలిగిందంటే, అది రాజకీయంలో ఉన్న అందరితో కలిసిపనిచేయటం ద్వారానే.

యువత, మధ్యతరగతి, రాజకీయంగా ప్రాతినిధ్యం దొరకని వర్గాలని ప్రధానస్రవంతిలోకి తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తించటం వల్లే కొత్త రాజకీయ సంస్కృతికి వేదికగా

2006లో లోక్‌సత్తా పార్టీని ప్రారంభించాం. కొత్త రాజకీయం కోసం తాడోపేడో తేల్చుకునే స్థాయిలో ఈ వర్గాలన్నీ అర్రులు జాస్తేనే మార్పు వేగవంతమవుతుంది. రాజకీయం అంచుల్లోకి నెట్టివేయబడ్డ ఈ వర్గాలన్నీ తమ గళాన్ని వినిపిస్తూ, సృజనాత్మకంగా వ్యవహరించటం మొదలుపెడితే పాతుకుపోయిన రాజకీయ పార్టీలన్నీ తమ పంథాలు మార్చుకుంటాయి, ప్రజాస్వామ్యాన్ని మెరుగుపరుస్తాయి. చాలా సమాజాల్లో మార్పు ఈవిధంగానే సాధ్యమైంది. ఈ పార్టీలు గనక ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైతే వాటంతటవే బలహీనపడి పరిమితమైపోతాయి, కొత్త రాజకీయ శక్తులు వాటి స్థానాన్ని భర్తీ చేస్తాయి.

నైతిక రాజకీయాలని పాటించే సంస్కరణల పార్టీకి కఠిన అవరోధాలు ఉంటాయి. ఒక్క ఓటు ఎక్కువొచ్చినా, తక్కువొచ్చినా ఫలితాలు తారుమారైపోయే మన ఎఫ్.పి.టి.పి ఎన్నికల వ్యవస్థలో ఎన్నికల్లో గెలుపు సాధించాలంటే నియోజకవర్గంలో చాలా ఎక్కువ శాతం ఓట్లు కావాలి. పరిస్థితులన్నీ అనుకూలించినా కొత్త పార్టీలు తక్షణ ఎన్నికల విజయం సాధించటానికి ఎదురీత పోరాటం చేయాల్సిందే. ఓట్ల కోసం డబ్బు, కండబలం, కులం, మతం, ప్రాంతం వంటి అంశాల మీద ఆధారపడకుండా, కొత్త రాజకీయ సంస్కృతి నిర్మాణం కోసం ఏర్పడిన లోక్‌సత్తా వంటి పార్టీలకు ఆ సవాలు ఇంకా సంక్లిష్టంగా ఉంటుంది.

లోక్‌సత్తాకు తెలుగునాట ప్రజలలో అపారమైన ఆదరణ, గౌరవం ఉన్నాయి. కానీ లోక్‌సత్తా అభ్యర్థులు గెలిచేస్థాయిలో లేరనే భావన వారికి ఓట్లు పడనీయకుండా, సీట్లు రాకుండా అడ్డుపడుతోంది. లోకసత్తాకు ఎన్నికలలో విజయాలు రాకపోవటానికి ఇదే ప్రాథమిక కారణం. 2009 ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఎంఐఎమ్, లోక్‌సత్తా సాపేక్షంగా సాధించిన ఫలితాలే ఇందుకు గొప్ప ఉదాహరణ. ఎంఐఎమ్, లోక్‌సత్తాలకి హైదరాబాద్ నగరంలో దాదాపు సమానంగా ఓట్లు వచ్చాయి. కానీ వారికి పడ్డ ఓట్లు ఏడు అసెంబ్లీ స్థానాలను అందిస్తే, లోక్‌సత్తా కేవలం ఒక్కచోట మాత్రమే గెలవగలిగింది. ఎప్పుడైతే ఒక రాజకీయ పార్టీ స్వచ్ఛందంగా కండబలం, ఉచిత తాయిలాలు, సంకుచిత విభజన రాజకీయాలు చేయకుండా వ్యవహరిస్తుందో, ఎన్నికల విజయాల మార్గం ముళ్లబాటగా, గోతుల ప్రయాణంగా మారుతుంది. కొత్త పార్టీలకు, నిజాయితీ పద్ధతులకు ప్రతికూలంగా ఎన్నికల వ్యవస్థ ఉండటంతో మంచి రాజకీయం చేసే పార్టీలు ఎదుర్కొనే సవాళ్లు మరింత పెరుగుతున్నాయి. ఓ వంక అభిమానం, గౌరవం ఓట్లుగా మారవు, మరోవంక పడిన ఓట్లకి తగిన సీట్లు రావు.

ఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీ సాధించిన అద్భుతమైన విజయం ఇందుకు భిన్నమైన ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఈ తరహా విజయాన్ని పునరావృతం చేయవచ్చనే ఎంతో పెద్దఎత్తున ఆశను ఆ పార్టీ కలిగించింది. జాగ్రత్తగా విశ్లేషిస్తే, ఆప్ విజయానికి ప్రత్యేక కారణాలు దోహదం చేశాయని తేలుతుంది.

- ఆ ప్రాంతం: ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే ఢిల్లీ ప్రజల తలసరి ఆదాయం మూడురెట్లు ఎక్కువ.
- జనాభా స్వభావం: ఢిల్లీ నగరం రాజకీయాల మీద, ఓట్ల మీద కులం, మతం, ప్రాంతం ప్రభావం చాలా తక్కువ.
- మరీ ముఖ్యంగా, మీడియా అనూహ్యరీతిలో ఆప్ ఎజెండాను సొంతం చేసుకుంది. అన్ని పత్రికలు, టి.వి ఛానళ్లు ఇతర పార్టీలను దాదాపు వదిలేసి, ఆప్‌కు అసాధారణమైన, సానుకూల ప్రచారాన్ని నిర్విరామంగా కల్పించాయి.

పై కారణాలన్నీ ఢిల్లీలో ఒక గొప్ప అనుకూల వాతావరణాన్ని సృష్టించి, తొలిపోటీలోనే ఆమ్‌ఆద్మీ అబ్బురపరిచే ఫలితాలను నమోదు చేయడానికి దోహదం చేశాయి. అయితే, దురదృష్టవశాత్తూ ఈ అనుకూల అంశాలు దేశంలో మరెక్కడా లేవు. 2009 ఎన్నికల్లో లోకసత్తా హైదరాబాద్‌లో దాదాపు 10 శాతం ఓట్లను సాధించింది. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో ఇంతకంటే తక్కువ ఫలితాన్ని సాధించింది. కొత్త రాజకీయ సంస్కృతిని వ్యాపింపజేయటానికి తలసరి ఆదాయం బాగా ఎక్కువగా వుండడం, ఆర్థిక స్థితి వల్ల పెరిగిన రాజకీయ అవగాహన, పట్టణీకరణ కీలకమైన అంశాలని ఈ ఫలితాలు కూడా రుజువు చేశాయి.

మధ్యయుగాల భావోద్వేగాలు, కుల సమీకరణాలు, డబ్బు, మద్యం, ఉచిత తాయిలాలు, ఒక్క ఓటు కూడా ఫలితాలను తారుమారు చేసే ఎన్నికల వ్యవస్థ ఉన్న తీవ్ర ప్రతికూల పరిస్థితులలో మనకున్న మద్దతును చట్టసభలో గెలుపును సాధించే తీర్పుగా తక్కువకాలంలో మలచటం చాలా కష్టమైన

పని.

ప్రజాస్వామ్య ఎన్నికలలో గెలుపు, ఓటములని నిర్ణయించాల్సింది ఓటు వేసే ప్రజలు, పోటీకి దిగేవారి నాయకత్వ పటిమ. కానీ తమ ఓటు వృధా అయిపోతుందేమోనని మంచి నాయకత్వానికి, స్వచ్ఛమైన రాజకీయానికి, నిజాయితీ అయిన ఎజెండాకి ప్రజలు ఓటు వెయ్యకపోతే, ఇప్పుడున్న రాజకీయం తీరు మారదు. అలాగే సమర్థ నాయకత్వాన్ని, ప్రజలకి భరోసాని ఇచ్చే శక్తిగల నాయకులు ఓట్లు కొనకుండా, తాత్కాలిక తాయిలాలివ్వకుండా మన సమాజంలో గెలుపు అసాధ్యం అని నమ్ముతూ నీతివంతమయిన పోరాటానికి దూరంగా ఉంటే పాత రాజకీయమే కొనసాగుతుంది. విత్తు ముందా, చెట్టు ముందా అనే ఈ సందిగ్ధంలో మన రాజకీయ ప్రక్షాళన, మంచి పాలన ఆలస్యమవుతున్నాయి. దేశం విలువయిన కాలాన్ని కోల్పోతోంది.

ఢిల్లీ ఓటర్లు ఎలా స్పందించారో, అంతిమంగా దేశప్రజలంతా అలాగే స్పందిస్తారనటంలో నాకెలాంటి సందేహమూ లేదు. కానీ, భారత్ మూస పోసినట్లుండే దేశం, సమాజం కాదు. దేశం వివిధ పొరలలో, వివిధ దశలలో ఉంది. కాలపరమైన, సామాజిక, ఆర్థికపరమైన మార్పులలో ఎన్నో అంతరాలున్నాయిక్కడ. సానుకూలమైన మార్పులకు వాతావరణం అన్ని చోట్లా కనిపిస్తూనేవున్నా, అవి పరిపక్వమై సాకారమయ్యే పరిస్థితి మాత్రం ప్రాంతం ప్రాంతానికీ మారిపోతూవుంటుంది. కానీ, ఒక దశాబ్ద కాలంలో - భారత్‌లోని ఎక్కువభాగం కొత్త రాజకీయాన్ని ఆహ్వానించే అవకాశం ప్రస్ఫుటంగా ఉంది.

ఈలోగా, ఎవరైతే మన విధానాలతో ఏకీభవిస్తూనే, తమ 'ఓటు వృధా' అవుతుందనే భయంతో ఇతర పార్టీలకు ఓట్లు వేస్తున్నారో ... ఆ ఓటర్లను ఒప్పించి, లోక్‌సత్తాకి వేసే ఓటు వృధా కాదని నచ్చజెప్పడానికి అవసరమైన వ్యూహాల్ని రూపొందించుకోవాల్సివుంది. లోక్‌సత్తాకి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలోను విస్తరించిన ఒక మోస్తరు ఓటు శాతం ఉంది. అది నగరాలలో, పట్టణాలలో ఎక్కువ ఉంటే, గ్రామాలలో తక్కువ ఉంది. కానీ కొన్ని చోట్ల మాత్రమే కేంద్రీకరించిన ఓటు లేదు. ఇప్పుడు రాష్ట్రమంతా విస్తరించిన ఒక మోస్తరు ఓటుని, నిర్దేశించిన నియోజకవర్గాలలో గెలుపు సాధించే ఓటుగా మార్చుకోవటం మన అవసరం. ఒక్కసారి ఎన్నికల్లో విజయానికి భరోసా లభిస్తే, ఓటర్లలో నమ్మకాన్ని ప్రోది చేయగల అనేకమంది సామర్థ్యం వున్న నాయకులు నియోజకవర్గాల వారీగా మార్పు తెచ్చే చోదకశక్తి బాధ్యతలు తీసుకోవడానికి ముందుకొస్తారు.

ఇతర పార్టీలతో వ్యూహాత్మక పొత్తులు, సర్దుబాట్లను తీవ్రంగా ఆలోచించాలని వాస్తవాలు, ఆధారాలతో కూడిన ఈ తార్కిక నేపథ్యం మనకు నిర్దేశిస్తోంది. అయితే, మన మౌలిక విలువల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, మన ఎజెండాను స్పష్టంగా లక్ష్మణ రేఖలతో పేర్కొంటూ వ్యూహాత్మక పొత్తులకు వెళ్ళడం ద్వారా బహుళ పార్టీ ప్రజాస్వామ్యంలో మనం బాధ్యతాయుత రాజకీయ పార్టీగా వ్యవహరించినవారమే అవుతాం. ఈ వ్యూహాలు మనం నిర్దేశించుకున్న లక్ష్యాల కోసం ఉండాలి, మన వరకు ఎంచుకున్న మార్గాన్ని తప్పరాదు. ఈ కారణంగానే మన మొదటి ఎంపికగా ఆమ్ ఆద్మీ పార్టీకి స్నేహహస్తాన్ని అందించాం. కానీ, వాళ్లు గుత్తాధిపత్యపు పాలకుల తీరులో వ్యవహరించారు. వారి అపరిపక్వత ఎలాంటిదో ఈపాటికి దేశమంతా గుర్తించింది.

నేల విడిచి సాము చేసే పరిస్థితులకి, సమాజం గొడవ పట్టని సంపన్న వర్గాలకి రాజకీయం కేవలం ఒక మేధోపరమైన ఆట, కానీ, వాస్తవంలోకి వస్తే, పరస్పర విరుద్ధమైన ప్రయోజనాలను సమన్వయం చేయడానికి రాజకీయం అత్యంత అవసరం అని అర్థమవుతుంది. భయంకరమైన, ఆత్మను క్షోభింపచేసే పేదరికాన్ని అంతం చేయటానికి, విశృంఖల దోపిడీని, మానవ హక్కుల తిరస్కారాన్ని అరికట్టటానికి విద్య, ఆరోగ్యం, ఉపాధికి అవకాశాలు కల్పించటానికి రాజకీయం అవసరం. దీన్నే సురాజ్యం అంటారు. ఇది ఆకర్షణీయమైనదో, ఆధ్యాత్మికమైనదో కాదు. దేశాభివృద్ధికి ఇదో పచ్చి వాస్తవిక అవసరం. ఈ నేపథ్యంలో, ఇతర పార్టీలతో కలిసి పనిచేయటానికి మన ప్రాతిపదికల్ని పరిశీలిద్దాం. మన పొత్తులు స్వచ్ఛమైన రాజకీయాలు, భిన్నత్వం, సుపరిపాలన కోసం స్పష్టమైన సంకల్పం ప్రాతిపదికన నడిచే సమాహారంగా ఉండాలి. మరీ ముఖ్యంగా- మన ఆర్థిక, విద్య, ఆరోగ్యం, అవినీతి నిరోధక, వికేంద్రీకరణ ఎజెండాలకి కట్టుబడి ఉండాలి.

ఎన్నికైన ప్రజాప్రతినిధులను సంస్కరణల దిశగా

నడిపించి, వాటిని సాధించిన చరిత్ర మనకున్నది. ఎన్నికల నిధుల సంస్కరణలు, రాజకీయాల్లో నేరసంస్కృతిని అదుపుచేసే సంస్కరణలను మన సమాజం నిరంతరం ద్వేషించే రాజకీయ నాయకుల ద్వారానే సాధించగలిగాం.

అది సాధ్యం. అది సాధ్యమని రుజువైంది. మనం సాధించి చూపాం.

అయినా ఇతర పార్టీలతో ఏరకమయిన సంపర్కం, పొత్తులు లేకుండా ఒంటరి ప్రయాణం చెయ్యటం ఒక్కటే అంగీకారయోగ్యమైన పరిష్కారమని మీరు భావించేట్టయితే, మీ అభిప్రాయాన్ని మేం అంగీకరించకపోయినా గౌరవిస్తాం.

మొత్తం రాజకీయ క్షేత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాక, మనకు ఇప్పుడు రెండు మధ్యేవాద పార్టీల మధ్య ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్, బీజేపీ. సర్దుబాటు అవకాశాలకు ఈ పార్టీలను మన ప్రమాణాలతో అంచనావేద్దాం.

- వంశపారంపర్య, కుటుంబ రాజకీయాలు: ఈ సిగ్గులేని ఫ్యూడల్ నియంతృత్వం భారత రాజకీయాలపై ప్రగాఢ ప్రభావం చూపుతోంది. భారత ప్రజాస్వామ్యం ఈవేళ పార్టీస్వామ్యం స్థాయికి దిగజారిపోయింది. మనం ఈ దేశానికి కానుకగా ఇచ్చిన 91వ రాజ్యాంగ సవరణని ఎన్నికైన ప్రజాప్రతినిధుల గొంతు నొక్కేందుకు పార్టీల స్వంతదారులు, యజమానులు ఉపయోగిస్తున్నారు. పార్టీల్ని వారసత్వ రాజకీయాల నుంచి అంతర్గత ప్రజాస్వామ్యంవైపు మళ్లించటం మన లక్ష్యం కావాలి.
- డబ్బు బలం: ఓట్ల కొనుగోలు, అక్రమంగా డబ్బు ఖర్చు చేయటం. లోక్‌సత్తా పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ తప్ప మిగతావారెవరూ ఈ విషయంలో పవిత్రులు కారు. వీరు, వారు అని తేడా లేకుండా మిగిలిన అన్ని పార్టీలూ రకరకాల రూపాల్లో డబ్బు రాజకీయాలకు పాల్పడుతున్నాయి. కనీసం ఎన్నికల ఖర్చు ప్రధానంగా ప్రచారం కోసం వినియోగించే దిశగా, క్రమక్రమంగా ఓట్ల కొనుగోలు ప్రభావం తగ్గిపోయేలా మనం గట్టిగా ఒత్తిడి తేవాలి.
- తాయిలాల, ఉచితాల సంస్కృతి: నిజమైన ఆర్థిక అభివృద్ధిని అందించే సత్తా లేక పేదరిక సంక్షోభ పరిష్కారానికి మౌలికవసతుల నిర్మాణం, విద్య, ఉద్యోగావకాశాలకు బదులు తాత్కాలిక తాయిలాల్ని అందిస్తూ ప్రజల్ని సంతృప్తి పరిచే ప్రయత్నం చేస్తున్నారు. మనకి కావలసింది ఆర్థిక ప్రగతి, ఉపాధి కల్పన, ఆదాయాల పెంపు తప్ప తాత్కాలిక తాయిలాలు కావు.
- ప్రజల మధ్య చిచ్చుపెట్టటం: సంకుచిత, ఓటు బ్యాంకు రాజకీయాలు కులం, ప్రాంతం, మతం, భాష వంటి సామాజిక చీలికలను అగాధాలుగా మారుస్తాయి. ప్రజల్ని చీల్చడంలో కులం, ప్రాంతం కూడా మతం లాగే ప్రమాదకరమైనవని మనం గుర్తించాలి.

ఈ అన్ని రకాల ప్రాతిపదికలలో కాంగ్రెస్ దారుణంగా విఫలమవుతుంటే, బీజేపీ మొదటి, మూడవ ప్రమాణాలలో తగిన స్థాయిలో ఉంది. కొంతమేరకు రెండవ ప్రమాణాన్ని కూడా అందుకోగలుగుతోంది. ఇక ఇటీవలి కాలంలో బి.జె.పి మతంతో సంబంధం లేకుండా ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పన, మంచి పాలన– ఇవే దేశానికి నేటి అవసరాలు అని స్పష్టంగా ప్రజల ముందుకు వస్తున్నది.

అతివాద ధోరణుల్ని సవరించి, ప్రగతి, అభివృద్ధి కోసం ఎజెండాను పరిపుష్టం చేయటం ఒక రాజకీయ పార్టీగా మన ప్రధాన బాధ్యత. ఒక ప్రధాన రాజకీయపార్టీ తన సంకుచిత, విభజన మతవాద ఎజెండాను విడిచి, ఆర్థిక అభివృద్ధిని తన ఎన్నికల ప్రచారరథంగా చేసుకునేందుకు తన మార్గాన్ని మార్చుకుంటున్నప్పుడు, ఈ దేశం కోసం మన లక్ష్యాలని సాకారం చేసుకునేందుకు తోడ్పాటునివ్వాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తించాలి.

ఇక మన తెలుగునాడును గూర్చి, రాబోయే రెండు రాష్ట్రాల భవిష్యత్తుని గూర్చి లోతుగా ఆలోచించి మనం పొత్తుల నిర్ణయం తీసుకోవాలి. అవినీతే పునాదిగా ఉన్న పార్టీలతోను, తెలుగునాట సంక్షోభాన్ని సృష్టించిన పార్టీలతోను పొత్తు సాధ్యం కాదు. లోక్‌సత్తా పార్టీ స్పష్టమయిన ఎన్నికల ఎజెండాని ప్రజల ముందు పెట్టింది. అందులో ప్రధానంగా అవినీతిపై పోరాటానికి బలమయిన ఏర్పాట్లు, స్థానికంగా గ్రామాలకి, పట్టణాల్లో వార్డులకి తలసరి గ్రాంటులు అందించి అధికారాన్ని ప్రత్యక్షంగా ప్రజల చేతుల్లో పెట్టటం, ప్రమాణాలతో కూడిన విలువైన విద్య ప్రతి బిడ్డకీ అందించే ఏర్పాటు, రెక్కాడితే డొక్కాడని

అసంఘటిత కార్మికులకి విద్య, ఆరోగ్యం, జీవన భద్రత, వ్యవసాయంలో రైతుకి రేటు ఇచ్చి, అదనపు విలువని చేకూర్చే విధానాలు, విద్యుత్ రంగాన్ని ప్రక్షాళన చేసి 24 గంటలు విద్యుత్తుని అందించటం, వస్తు ఉత్పత్తి రంగంలో పెద్దఎత్తున ఉపాధి కల్పన, మహిళల భద్రతకి ఏర్పాట్లు, మద్యం బారిన పడ్డ కుటుంబాలకి తాగుడు మహమ్మారి నుంచి విముక్తి, హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాల కోసం వనరులు – ఇవి కీలకమయినవి. మన ప్రాతిపదికల మేరకు ఈ ఎజెండాతో కలిసొచ్చే పార్టీలతో స్థానికంగా పొత్తులకి మనం సిద్ధం కావాలి.

గాంధీ కూడా అలీ సోదరులతో, వారి ఖిలాఫత్ ఉద్యమంతో కలిసి పనిచేశారు. కానీ, ఆయన్ని ఆ సంకుచిత ఎజెండా కోసం జరిగిన ఆ పొత్తు ద్వారా అంచనా వేస్తున్నామా లేక స్వాతంత్ర్య సాధనకు అందించిన తోడ్పాటు ద్వారా అంచనా వేస్తున్నామా? మనం ఒక సమాజంలో జీవిస్తున్నాం తప్ప ఆదర్శమయ ఊహాలోకంలో కాదు. నిర్మాణంలో ఉన్న దేశంలో జీవిస్తున్నాం మనం. ఉన్న పరిస్థితులలో జాతి లక్ష్యాలని సాధించే దిశగా అడుగులు వెయ్యటం మన కర్తవ్యం. లేదంటే అసాధ్యమయిన అద్భుతం సుసాధ్యమయిన మంచికి శత్రువవుతుంది. సమాజం అంతా మారి, దేశ రాజకీయం అంతా ప్రక్షాళన జరిగే దాకా మనం ప్రేక్షకపాత్ర వహిద్దామంటే జాతికి చాలా నష్టం వాటిల్లుతుంది. ఆర్థిక వ్యవస్థని, రాజకీయాన్ని గాడిన పెట్టటానికి అనుక్షణం అప్రమత్తంగా మనకున్న అవకాశాల్ని వినియోగించుకోవాలి. ప్రతిరోజు ఆలస్యానికి కోట్లాది సామాన్యులు మూల్యం చెల్లిస్తున్నారని మనం గుర్తించాలి.

ఇక పొత్తులు ఎన్నికల ముందు మంచిదా, ఎన్నికల తరువాతనా అన్నది ప్రశ్న.

ఒక కార్యాచరణ ప్రాతిపదికన ఎన్నికల ముందు పొత్తు లేదా సర్దుబాటును నైతికమైనదిగా, ప్రజల తీర్పు ఉండటం వల్ల ఎక్కువ విలువైనదిగా, ఎన్నికల తర్వాత పొత్తుని అనైతికమైనదిగా, అవకాశవాద ధోరణితో కూడినదిగా, ప్రజల ఆమోదం లేనిదిగా పరిణతి చెందిన అన్ని ప్రజాస్వామ్య దేశాలలో సాధారణంగా ప్రజలు భావిస్తుంటారు.

ఈ సమయంలో, పైన పేర్కొన్న ప్రాతిపదికని ఇతర పార్టీలు ఆమోదిస్తాయో లేదో లోక్‌సత్తా ఖచ్చితంగా చెప్పలేదు. ఒక బాధ్యతగల రాజకీయ పార్టీగా మనం ప్రజల కోసం అటువంటి పొత్తు లేదా సర్దుబాటుకు గల అవకాశాల్ని వెతకాల్సిన అవసరం ఉంది., ఆ ప్రక్రియను నిబద్ధతతో, నిజాయతీ మార్గంలో పారదర్శకంగా చేపట్టాల్సి ఉంది.

పొత్తు కుదిరితే, భాగస్వాములందర్నీ ఒకే గాటన కట్టాల్సిన అవసరం లేదు. నిజానికి, కూటమిలోని ఒక భాగస్వామి గనక విభజన, విద్వేష రాజకీయాలను మాట్లాడితే, మనం వెంటనే దాన్నుంచి బైటపడతాం. తిరిగి కూడా చూడం. వారి రాజకీయ పంథాని బట్టి, వారి నిర్ణయాలని బట్టి, చర్యలని బట్టి మనం వారి పట్ల వైఖరిని ప్రదర్శించాల్సి ఉంటుంది. వారు చేసే మంచికి సహకరించటం, పొరపాట్లు జరిగితే సరిదిద్దటం, మౌలిక ప్రజాస్వామ్య విలువలని మంట గలిపితే వారిని తిరస్కరించటం– వీటన్నింటికీ మనం సిద్ధపడాలి.

ఏ సర్దుబాటు, పొత్తులు ఉన్నా, ఈ రాజకీయ అవగాహనతో, లోక్‌సత్తా సిద్ధాంతాలకు అనుగుణంగానే ఉంటుంది. లోక్‌సత్తా పొత్తుల కోసం వెంపర్లాడదు, కానీ కలిసి పనిచేయటానికి, చర్చించటానికి సంకోచించదు.

ఎప్పుడైనా దేశ అవసరాలకు తగ్గట్టు వ్యవహరించటమే లోక్‌సత్తా తొలి ప్రాధాన్యత. పార్టీ అవసరాల కోసం దేశ అవసరాలను ఎప్పుడూ తాకట్టుపెట్టం.

ఇది నాకు ఒక సంక్లిష్ట ప్రయాణం. ముగించే ముందు, దీని మీద లోతుగా ఆలోచించి, కొత్త రాజకీయాన్ని కొనసాగిస్తూ ప్రజాప్రయోజనాల్ని పెంపొందించేందుకు ఒక ఆచరణాత్మక వ్యూహాన్ని వెలువరించాలని నా లోక్‌సత్తా సహచరులకు విజ్ఞప్తి చేస్తున్నాను. లోక్‌సత్తా సహచరులు సమాజంలో అరుదైన వ్యక్తులు. సమాజం రాజకీయాన్ని అంటరానిదిగా భావిస్తున్న కాలంలో మీరంతా రాజకీయ ప్రక్షాళన ఉద్యమంలో భాగస్వాములయ్యారు. రాజకీయాన్ని పవిత్ర వ్యాసంగంగా ఎంచుకున్నారు. అందుకు లోక్‌సత్తాని వేదికగా చేసుకున్నారు. మనం మౌలిక విలువల విషయంలో, దేశ ప్రయోజనాల విషయంలో ఏనాటికీ రాజీ పడం. ఈ సంకల్పంతో, ఆచరణతో, దృఢ విశ్వాసంతో ఈ దేశానికి ఎన్నో ఫలితాలని సాధించాం. అదే సంకల్పంతో, విశ్వాసంతో నిస్సంకోచంగా నడుద్దాం. మన ప్రజాస్వామ్యాన్ని మారుద్దాం. యువతరం ఆశల్ని నెరవేరుద్దాం.

★

# లోక్‌సత్తా పార్టీ

## అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులకు మార్గదర్శకాలు- 2014

## లోక్‌సత్తా పార్టీ అభ్యర్థులకు సూచనలు

**1. నామినేషన్ ఫారం**

- ప్రతి అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు వెయ్యవచ్చును.
- నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసరు నుండి కనీసం నాలుగు నామినేషన్ ఫారాలను తెచ్చుకోవాలి.
- ఒక నామినేషన్ ఫారం జిరాక్స్ తీసుకుని దానిని నమూనాగా ముందు పూర్తి చెయ్యండి. దీనిని రిటర్నింగ్ ఆఫీసరుకు చూపించి అనుమాన నివృత్తి చేసుకోవాలి. ఒక అడ్వకేట్ మిత్రునికి ఈ బాధ్యత అప్పగించండి. నామినేషన్ పరిశీలన (స్క్రూటిని) సమయంలో మీకు అడ్వకేట్ సహాయం ఎలాగూ అవసరం వుంటుంది.

**2. అభ్యర్థి పేరున్న ఓటర్ల జాబితా**

- నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసరు దగ్గర నుండి ఒక అధికారయుతమైన ఓటర్ల జాబితాను ముందుగా కొనుగోలు చెయ్యండి.
- ఓటర్ల జాబితాలో అభ్యర్థి పేరు ఏ భాగంలో ఏ సీరియల్ నెంబరులో నమోదు అయినదీ సరిచూసుకుని ఆ భాగాన్ని వేరు చేసి పెట్టుకోవాలి. ఆ భాగం చివరలో తొలగింపుల జాబితాలో మీ పేరు వుంటే మీ ఓటు లేనట్టు అవుతుంది. అందుచేత తొలగింపుల జాబితాను కూడా సరిచూసుకోవాలి.
- ఓటర్ల జాబితాలో మీ పేరు/తండ్రి/ తల్లి/ భార్య పేర్లలో అక్షర దోషాలు, తప్పులు వుంటే ముందే రిటర్నింగ్ అధికారికి ఒక ఉత్తరం రాసి స్వయంగా అందించండి. వారి సలహా తీసుకోండి. రాసిన ఉత్తరం ప్రతిని మీ దగ్గర ఉంచుకోండి.

**3. అభ్యర్థి ఓటు వేరే నియోజకవర్గంలో ఉంటే**

- పోటీ చేస్తున్న అభ్యర్థి విధిగా ఆ నియోజకవర్గంలోనే ఓటరు అయివుండనక్కరలేదు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో ఓటరుగా వున్న పోటీ చెయ్యవచ్చును.
- రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో ఓటరుగా వుంటే ఆ నియోజకవర్గం ఓటర్ల రిజిస్ట్రేషన్ అధికారి నుండి సర్టిఫైడ్ కాపీని తీసుకుని దాని ప్రకారం నామినేషన్ ఫారం పూర్తి చెయ్యాలి. సర్టిఫైడ్ కాపీ జిరాక్స్ ప్రతిని మీ దగ్గర ఉంచుకోవాలి.

**4. ప్రతిపాదకుల వివరాలు - సంతకాలు**

- అభ్యర్థి నామినేషన్‌కు 10 మంది ప్రతిపాదకులు వుండాలి.
- ప్రతిపాదకులు విధిగా ఆ నియోజకవర్గంలోనే ఓటర్లుగా నమోదు అయివుండాలి.
- ప్రతిపాదకుల్ని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలి. నియోజకవర్గ ఓటర్ల జాబితాలో వారి పేర్లు వున్న భాగాలు సీరియల్ నెంబర్లు ముందుగా గుర్తించి ఆ భాగాలను వేరు చేసి వుంచుకోవాలి.
- **తొలగింపుల జాబితాలో వున్న వారి పేర్లు ప్రతిపాదకులుగా లేకుండా చూసుకోవాలి.**
- నాలుగు సెట్ల నామినేషన్లలో వేర్వేరు ప్రతిపాదకుల్ని గాని, ఒకదానిలో వారిని కొందరిని మరొక దానిలో గాని వినియోగించుకోవచ్చును. నామినేషన్ పత్రం పూర్తి చేసి వారి పేర్లు ఎదురుగా వారి సంతకాలను పెట్టించాలి.

**5. లోక్‌సత్తా పార్టీ అభ్యర్థి - గుర్తుల ప్రాధాన్యత**

- లోక్‌సత్తా పార్టీ అభ్యర్థులు తాము లోక్‌సత్తా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు రాసుకోవాలి.
- ఎన్నికల గురుగా 'విజిల్ (ఈల)' రాయాలి.

**6. అభ్యర్థి సంబంధించిన కేసుల వివరాలు**

నామినేషన్ పత్రంలో మూడు తరహాల కేసుల వివరాలు పూరించవలసి వుంటుంది.

1. ప్రజాప్రాతినిధ్యం చట్టం కింద శిక్షలు పడిన కేసుల వివరాలు
2. రెండేళ్లు అంతకు మించి కారాగార శిక్షలు పడిన కేసుల వివరాలు
3. ఇలాంటి కేసులకు సంబంధించిన అప్పీళ్లు, రివిజన్ పిటీషన్లు కోర్టుల ముందు **పెండింగ్‌లో వున్న కేసుల వివరాలు:** వివరాలను ముందుగానే సేకరించి పెట్టుకుని పూర్తిచెయ్యాలి.

ఈ అంశాల పరిధిలోకి రాని చిల్లర కేసులు వుంటే వాటి వివరాలను సేకరించి పెట్టుకోండి. నామినేషన్‌కు సహాయకునిగా పెట్టుకున్న అడ్వకేట్‌ను సంప్రదించండి. ఎవరైనా అభ్యంతరం పెడితే చెప్పడానికి వీలవుతుంది.

**7. నామినేషన్ పత్రంతో పాటు విధిగా సమర్పించాల్సిన అఫిడవిటు**

**గమనిక :** నామినేషన్ పత్రంలో పూరించిన వివరాలు ఈ అఫిడవిట్‌లో వివరాలు ఒకే విధంగా వుండాలి.

1. అభ్యర్థి తనమీద రెండేళ్లు అంతకు మించి శిక్ష పడే అవకాశాలున్న కేసుల వివరాలు – అలాగే రెండేళ్లు అంతకు మించి శిక్ష పడిన కేసుల వివరాలు.
2. కోర్టులో పెండింగ్ కేసుల వివరాలు
3. అభ్యర్థి పేరు మీద, భార్య పేరు మీద, ఆధారపడిన మైనర్ పిల్లల పేరు మీద లేదా అభ్యర్థి ఆదాయం మీదే ఆధారపడిన వారి పేర్ల మీద వున్న స్థిర, చరాస్తులు, బ్యాంకు ఖాతాలు, పాన్‌కార్డు, వార్షిక ఆదాయం – ఆదాయం పన్ను వివరాలు. ఈ వివరాలు అఫిడవిట్‌లో కోరిన విధంగా పూరించాలి.

(మీ బ్యాంకు ఖాతాలలో నామినేషన్ తేదీ నాటికి వున్న నిల్వలను చూపించాలి. మీ ఆదాయపు పన్ను శాఖకు మీరు సమర్పించే రిటర్నింగ్‌కు అనుగుణంగా ఆదాయ వివరాలను రూపొందించుకోవాలి. మీ ఆస్తులకు సుమారుగా ప్రస్తుత మార్కెట్ విలువను కట్టి చూపించాలి.)

4. చెల్లించవలసిన బాకీలు : పబ్లిక్ ఆర్థిక సంస్థలకి, ప్రభుత్వ సంస్థలకి లేదా ఇతరులకెవరికైనా చెల్లించాల్సిన బాకీల వివరాలు అఫిడవిట్‌లో కోరిన విధంగా పూరించాలి.
5. అభ్యర్థి విద్యార్హతల వివరాలు : అఫిడవిట్‌లో కోరిన విధంగా పూరించాలి.

ఈ అఫిడవిటును నోటరీ చేయించి ఇవ్వాలి. నోటరీ సూచించిన స్టాంప్ పేపరు మీద చేయించాలి. అఫిడవిట్‌లో ఏ ఒక్క అంశాన్ని ఖాళీగా వదిలిపెట్టవద్దు. ఒకవేళ ఆ అంశం వర్తించకపోతే 'వర్తించదు' అని స్పష్టంగా రాయవలెను.

**(గమనిక: ఈ అఫిడవిట్ జిరాక్స్ కాపీలను రాష్ట్ర పార్టీ ఆఫీసుకు పంపించండి.)**

**8. డిపాజిట్**

నామినేషన్ పత్రంతో పాటు అసెంబ్లీ అభ్యర్థులు రూ॥ 10,000/– డిపాజిట్‌గా చెల్లించాలి. నామినేషన్ పత్రంతో పాటు ఈ డిపాజిట్‌ను నగదుగా రిటర్నింగ్ ఆఫీసరుకు చెల్లించి రశీదు తీసుకోవాలి. యస్.సి, యస్.టీ, అభ్యర్థులు రూ॥ 5,000/– డిపాజిట్‌గా చెల్లిస్తే సరిపోతుంది.

యస్.సి, యస్.టీ, అభ్యర్థులు తమ కుల ధృవీకరణ పత్రాలను దగ్గర వుంచుకోవాలి. జనరల్ సీటులో పోటీ చేసే యస్.సి, యస్.టీ, అభ్యర్థులకు కూడా డిపాజిట్ రాయితీ వర్తిస్తుంది.

**9. ప్రమాణం - ప్రమాణపత్రం**

నామినేషన్ వేసినప్పుడే అభ్యర్థి విధిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్ద ప్రమాణం చెయ్యాలి. ప్రమాణం చేసినట్లుగా రిటర్నింగ్ అధికారి ఇచ్చే రశీదు తీసుకుని జాగ్రత్తగా పెట్టుకోవాలి.

**10 . నాలుగు సెట్లు నామినేషన్లు**

ప్రతి అభ్యర్థి నాలుగు సెట్లు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చును. లోక్‌సత్తా పార్టీ అభ్యర్థులు నాలుగు సెట్లు దాఖలు చెయ్యాలి.

- ఈ నాలుగు సెట్లకీ ఒక డిపాజిట్ సరిపోతుంది. ప్రతి సెట్టుకూ వేరుగా డిపాజిట్ కట్టనక్కరలేదు.
- అలాగే నోటరీ చేయించిన జిరాక్స్ కాపీలను జత చేస్తే ప్రత్యేకంగా అఫిడవట్లు వేరుగా అవసరం వుండదు.

- ప్రతిపాదకుల పేర్లు మార్చుకోవచ్చును. ఒక నామినేషన్ పత్రంలో పొరపాటు జరిగితే మరొక నామినేషన్ పత్రం చెల్లుతుంది. అందువల్ల ప్రతిపాదకుల పేర్లు కచ్చితంగా సరిచూసుకుని పెట్టుకోవాలి.
- సంతకాలు బ్లూ బాల్‌పెన్‌తో చేయవలెను.

**11. నామినేషన్ దాఖలు**

- నామినేషన్ పత్రాలు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తారు. ముందుగా రిటర్నింగ్ ఆఫీసరుతో సమయం తీసుకుని నామినేషన్లు వెయ్యండి. నామినేషన్ రోజున ప్రదర్శనలు, జన సమీకరణలు చేసుకోవచ్చు. రిటర్నింగ్ ఆఫీసరు కార్యాలయానికి 100 మీటర్లు ముందే దానిని ముగించాలి.
- రిటర్నింగ్ ఆఫీసరు కార్యాలయంలోకి 5గురిని మాత్రమే అనుమతిస్తారు.
- అభ్యర్థితో పాటు ఒక ప్రతిపాదకుడు మరొక ముగ్గురు మాత్రమే ఉండాలి. ఇందులో ఒక అడ్వకేటు మిత్రుని తప్పక తీసుకువెళ్లండి.
- నామినేషన్ దాఖలు పర్చిన తరవాత చెక్ లిస్ట్ యొక్క డూప్లికేట్ కాపీని విధిగా తీసుకోవాలి.

**12. 'ఎ' 'బి' ఫారంల దాఖలు**

**నామినేషన్ల గడువు ముగిసేలోగా లోక్‌సత్తా పార్టీ అభ్యర్థి పార్టీ తరపున 'ఎ' ఫారం, 'బి' ఫారం ఒరిజినల్ కాపీలను రిటర్నింగ్ ఆఫీసర్‌కు సమర్పించాలి.** రాష్ట్ర పార్టీ అధ్యక్షుని సంతకం గల 'ఎ' ఫారం, 'బి' ఫారాలను ముందుగా అభ్యర్థులకు పంపుతాము. నామినేషన్ల గడువు ముగిసే చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే ఈ ఫారాలను అందించాలి. లేకపోతే పార్టీ అభ్యర్థిగా గుర్తింపు ఉండదు. ఎన్నికల గుర్తు కేటాయింపులో ప్రాధాన్యత పోతుంది.

**నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ)**

I. నియోజకవర్గ ఎన్నికల అధికారి నామినేషన్ల పరిశీలన చేస్తారు. తేదీ, సమయం ముందుగానే తెలుసుకుని లోక్‌సత్తా పార్టీ అభ్యర్థులు విధిగా స్క్రూటినీకి హాజరు కావాలి.

II. స్క్రూటినీకి అభ్యర్థితో పాటు మరో ముగ్గురు హాజరు కావచ్చును. 1. ఒక ప్రతిపాదకుడు 2. అభ్యర్థి ఎన్నికల ఏజంటు 3. అభ్యర్థి రాతపూర్వకంగా ధృవీకరించిన మరొకరు.

అభ్యర్థులు తమ అడ్వకేట్‌ను మూడవ వ్యక్తిగా నిర్ణయించుకోవాలి. వారి పేరుతో ధృవపత్రాన్ని రాసిపెట్టుకుని రిటర్నింగ్ అధికారికి ఇవ్వాలి.

**III. అభ్యర్థి దగ్గర ఉంచుకోవలసిన పత్రాలు**

1. వేసిన నామినేషన్ సెట్ల జిరాక్స్ కాపీలు
2. అభ్యర్థి పేరు, ప్రతిపాదకుల పేర్లు వున్న ఓటర్ల జాబితాల భాగాలు
3. అభ్యర్థి వయస్సు ధృవీకరణ పత్రం
4. డిపాజిట్ చేసిన రశీదు
5. ప్రమాణం చేసినట్లు ఇచ్చిన రశీదు
6. నామినేషన్లతో పాటు నోటరీ చేయించి ఇచ్చిన అఫిడవిటు జిరాక్స్ కాపీ
7. యస్.సి, యస్.టి తరగతులకు చెందిన వారు తమ కుల ధృవీకరణ పత్రాలు

**IV. అభ్యర్థిత్వాన్ని తిరస్కరించడానికి వీలున్న అంశాలు**

1. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల్లో పోటీకి అనర్హులని స్పష్టంగా ప్రకటించబడినపుడు. ఎన్నికలలో పోటీకి డిబార్ చేయబడిన వారు.
2. ప్రమాణం చేసినట్లు ఆధారం లేనప్పుడు
3. నామినేషన్ పత్రంలో వయస్సు స్పష్టంగా రాయనప్పుడు
4. నామినేషన్ పత్రంలో అభ్యర్థి సంతకం లేదా ప్రతిపాదకుల సంతకాలు లేనప్పుడు
5. నిర్దేశించిన సంఖ్యలో ప్రతిపాదకులు లేనప్పుడు, ప్రతిపాదకులు ఆ నియోజక వర్గం ఓటర్లు కానప్పుడు
6. డిపాజిట్ చెల్లించక పోయినా, పూర్తి మొత్తం చెల్లించక పోయినా
7. రిజర్వు స్థానాలలో పోటీ చేసే అభ్యర్థులకు తగిన కుల ధృవీకరణ పత్రాలు లేనప్పుడు
8. అభ్యర్థి తాను రెండు స్థానాల కంటే మించి పోటీ చేయడం లేదన్న ధృవీకరణ చేయనప్పుడు

9. నామినేషన్ పత్రంతో పాటు నోటరీ చేసిన అఫిడవిటు జత పర్చనప్పుడు

ఈ అంశాలు ఆధారంగా రిటర్నింగ్ ఆఫీసర్ నామినేషన్ పత్రాలను తిరస్కరించే అవకాశం వుంది. అందుచేత వీటికి ఆస్కారం లేకుండా చూసుకోవాలి.

ప్రత్యర్థులు ఏవైనా చిల్లర కారణాలతో, సాంకేతికమైన అచ్చుతప్పుల మీద, అఫిడవిట్లలో చిన్న తేడాల మీద అభ్యంతరాలు లేవనెత్తితే వాటికి అక్కడికక్కడే వాదించడానికి మీ వెంటవున్న అడ్వకేట్‌ను వినియోగించుకోండి.

ఒక వేళ ఏదైనా కారణాల మీద నామినేషన్ తిరస్కరిస్తే రిటర్నింగ్ అధికారి ఇచ్చే రాతపూర్వకమైన పత్రం తీసుకుని దానిమీద వివరణ ఇవ్వడానికి, తగిన అధారాలు అందించడానికి గడువు కోరండి. మీకు ఒకటి రెండు రోజులు గడువు ఇస్తారు. గడువులోగా తగిన ఆధారాలతో ఎన్నికల అధికారి ముందుకు వెళ్ళండి.

**ఎన్నికల ఏజంటు నియామకం - గుర్తింపు కార్డులు**

అభ్యర్థి తన తరపున వ్యవహరించటానికి ఒక ఎన్నికల ఏజెంటును నియమించుకోవాలి. మీరు ఎంపిక చేసుకున్న వారి పేరు, ఫొటోలతో ఫారం '8' పూరించి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి రెండు కాపీలను అందించాలి. ఎన్నికల అధికారి ఎన్నికల ఏజెంటుకు ఫొటో గుర్తింపు పత్రాన్ని ఇస్తారు.

అభ్యర్థి తన ఫొటోలను రెండింటిని రిటర్నింగ్ అధికారికి ఇవ్వాలి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అభ్యర్థికి ఫోటో గుర్తింపు పత్రం అందజేస్తారు.–

**ఎన్నికల జమా ఖర్చులకు ప్రత్యేక బ్యాంక్ అకౌంటు :**

**ప్రతి అభ్యర్థి నామినేషన్‌కు కనీసం ఒకరోజు ముందైనా ఎన్నికల ప్రచార జమా ఖర్చుల కోసం ప్రత్యేకంగా ఒక బ్యాంక్ అకౌంట్ తెరవాలి. ఈ అకౌంట్ అభ్యర్థి పేరు మీద కానీ, అభ్యర్థి, ఎన్నికల ఏజెంటు పేర్లమీద తెరవాలి.** ఇది ఏ బ్యాంక్‌లోనైనా తెరవవచ్చు. ప్రచార సమయంలో జమాఖర్చులు ఈ అకౌంట్ నుండే జరపాలి. ఆ బ్యాంక్ ఖాతా వివరాలను నామినేషన్ వేసే సమయంలో రిటర్నింగ్ అధికారికి సమర్పించడం మర్చిపోవద్దు.

**ఎన్నికల జమాఖర్చుల పుస్తకం**

రోజువారీ ఎన్నికల జమాఖర్చులను నమోదు చేసి అధికారులకు సమర్పించటానికి వినియోగించే జమాఖర్చుల పుస్తకాన్ని రిటర్నింగ్ అధికారి నుండి తీసుకోవాలి.

# ప్రచారంలో పాటించాల్సిన నియమాలు

**ప్రచార వాహనాలు**

1. ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థి ఎన్ని వాహనాలనైనా ఉపయోగించుకోవచ్చును. అయితే రిటర్నింగ్ అధికారి నుండి ప్రతి వాహనానికి తప్పనిసరిగా అనుమతి పొందాలి. రిటర్నింగ్ అధికారి నుండి పొందిన అనుమతి పత్రాన్ని వాహనం ముందు అద్దంపై అంటించాలి. అనుమతి పత్రంలో అభ్యర్థి పేరు, వాహనం నంబరు తప్పనిసరిగా ఉండాలి.

- **ఇలా అనుమతి పొందిన ప్రతి వాహనం మీద చేసే ఖర్చు అంతటినీ అభ్యర్థి ఎన్నికల వ్యయంలో విధిగా చూపించాలి.**
- అనుమతి లేని వాహనాలను అభ్యర్థి ప్రచారంలో వినియోగించడం అపరాధం అవుతుంది. దానికి జరిమానా విధించవచ్చు.
- స్థానిక చట్టాలకు, నిషేధపు ఉత్తర్వులకు లోబడి అనుమతి పొందిన ప్రభుత్వ ఆస్థులపై మాత్రమే పార్టీ లేదా అభ్యర్థికి సంబంధించిన పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్లు, జెండాలు కట్టుకోవాలి.

**గోడరాతలు, హోర్డింగ్‌లు - యజమానుల అనుమతి**

యజమాని నుండి లిఖితపూర్వకమైన అనుమతిని పొందిన తరువాత మాత్రమే ప్రైవేటు ఆవరణలు, గోడలపై

రాతలు, పోస్టర్లు, అతికింపు, హోర్డింగ్‌ల ఏర్పాటు, బ్యానర్లు కట్టడం వంటివి చెయ్యవచ్చు. అనుమతి పత్రం నకలును 3 రోజులలోగా సంబంధిత ఎన్నికల అధికారికి అందచేయాలి.

### ఊరేగింపులు, బహిరంగసభలు

- ఊరేగింపులకు, బహిరంగ సభలకు ముందుగా సంబంధిత అధికారుల నుండి అనుమతి తీసుకోవాలి. ఊరేగింపులలో పార్టీ వాహనంపై గాని, స్వంత వాహనంపై గాని పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్‌లు, జెండా వంటి వాటిని ప్రదర్శించవచ్చు.
- ప్రభుత్వ, ప్రైవేటు ఎయిడెడ్ వంటి విద్యాసంస్థల ఆవరణలను, ఆట స్థలాలను రాజకీయ ప్రచారాలకు, ర్యాలీలకు, బహిరంగ సభలకు వినియోగించరాదు.
- మోటార్ వెహికల్ అధికారి అనుమతితో ప్రత్యేక ప్రచార రథాలను రూపొందించుకుని వినియోగించుకోవచ్చు.

### తాత్కాలిక కార్యాలయాలు

- ఒక పార్టీ తరపున లేదా అభ్యర్థి తరపున తాత్కాలికంగా ఎన్నికల కార్యాలయాలు ప్రారంభించవచ్చు. ప్రభుత్వ లేదా ప్రైవేటు స్థలాలను ఆక్రమించి అటువంటి కార్యాలయాలను ఏర్పాటు చెయ్యకూడదు.
- మతపరమైన ప్రదేశాలను, మతపరమైన ఆవరణలను వినియోగించరాదు. విద్యా సంస్థలకు, ఆస్పత్రులకు దగ్గరలో అవి ఉండకూడదు. పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్ల లోపు దూరంలో ఉండకూడదు.
- కార్యాలయాలలో పార్టీ గుర్తుతో కూడిన ఒక జెండాను గాని, ఒక బ్యానర్‌ను గాని ఏర్పాటు చేసుకోవచ్చు. బ్యానర్ 4×8 అడుగుల సైజు మించకూడదు. స్థానిక చట్టాలు, నియమాల ప్రకారం బ్యానర్ సైజు అంత కంటే తక్కువ వుంటే, తక్కువ సైజునే వినియోగించాలి.

### ప్రచార సమయం

- ఉదయం 6 గంటలకు ముందు, రాత్రి 10 గంటల తర్వాత బహిరంగ సభలు నిర్వహించకూడదు. మైక్ ప్రచారాన్ని సాగించకూడదు. పోలింగు ముగిసే సమయానికి 48 గంటలకు ముందు ప్రచారాన్ని నిలిపివేయాలి. ఎలాంటి బహిరంగ సభలు, వూరేగింపులు నిర్వహించకూడదు.
- ప్రచార సమయం ముగిసిన వెంటనే ఇతర ప్రాంతాల నుండి పార్టీ ప్రచారానికి వచ్చిన నేతలు, పార్టీ ప్రచార కార్యకర్తలు ఆ నియోజకవర్గం లో వుండకూడదు. ప్రచార సమయం ముగిసిన వెంటనే వారు నియోజక వర్గం విడిచి వెళ్ళిపోవాలి.

### టోపీలు, మాస్క్‌లు

- ప్రచారంలో భాగంగా టోపీలను, మాస్క్‌లను, కండువాలను, స్కార్ఫ్‌లను వగైరాలను... ధరించవచ్చు. అయితే వాటి ఖరీదును అభ్యర్థి తన ఎన్నికల వ్యయంలో చూపించాల్సి వుంటుంది.
- అభ్యర్థిగాని, పార్టీగాని, ప్రచారానికి వినియోగపడే చీరలను, షర్టులను పంపిణీ చేయకూడదు. పంపిణీ చేయడం ఎన్నికల ప్రలోభం కిందికి వస్తుంది.

### కరపత్రాలు, పోస్టర్లు

- స్థానికంగా ప్రచురించుకునే కరపత్రాలు, పోస్టర్లపై విధిగా ప్రచురణకర్త, ముద్రాపకుని పేరు, చిరునామా విధిగా ఉండాలి.
- వాటి ప్రతులను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. వీటి ఖర్చును అభ్యర్థి ఎన్నికల వ్యయంలో విధిగా చూపించాలి.

## పోలింగురోజు పాటించాల్సిన నియమాలు

### పోలింగ్ స్టేషన్ శిబిరాలు

- పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్లు మించిన దూరంలో పార్టీ తరపున గాని, అభ్యర్థి తరపున గాని ఎన్నికల శిబిరం ఏర్పాటు చెయ్యవచ్చు. 1 టేబులు, 2 కుర్చీలు మాత్రమే ఉండాలి. నీడ కోసం గొడుగుగాని, టార్పాలిన్ గుడ్డ గాని ఏర్పాటు చేసుకోవచ్చు. 3×41/2 అడుగుల బ్యానర్ అభ్యర్థి పేరు, ఎన్నికల గుర్తుతో ఏర్పాటు చేసుకోవచ్చు.
- ఎన్నికల శిబిరం ఏర్పాటు కోసం సంబంధిత అధికారి నుండి ముందుగానే లిఖితపూర్వక అనుమతి పొందాలి. శిబిరంలో వున్న కార్యకర్తల వద్ద అనుమతి పత్రం ఉండాలి. పోలీసులు లేదా ఎన్నికల అధికారులు కోరినపుడు అనుమతి పత్రాన్ని చూపించాలి.

- పోలింగురోజున పోలింగు కేంద్రానికి 100 మీటర్ల దూరంలోపు ప్రచారం చేయరాదు.

**జిల్లా ఎన్నికల అధికారి - ఓటరు సహాయ కేంద్రం**

- మూడు లేదా అంతకంటే ఎక్కువ పోలింగ్‌బూత్‌లు ఒకే ఆవరణలో వున్నట్లయితే, ఓటర్లకు సహాయపడేందుకు అధికార యంత్రాంగమే ఒక "ఓటరు సహాయ కేంద్రాన్ని" ఏర్పాటు చేస్తుంది. ఓటర్ల జాబితాలతో అధికారులు బృందం ఒకటి అటువంటి కేంద్రంలో వుంటారు. ఓటరు సీరియల్ నంబరు, ఏ బూత్‌లో ఓటు వెయ్యాలి వంటి వివరాలను వారు ఓటర్లకు అందచేస్తారు.
- రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల శిబిరాలు ఏర్పాటు చేసుకోలేనప్పుడు ముందుగా జిల్లా ఎన్నికల అధికారికి తెలియజేసుకుంటే అక్కడ కూడా ఓటరు సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు.
- పోలింగురోజున పోలింగు కేంద్రానికి గాని, కేంద్రం దగ్గరకి గాని, ఎలాంటి ఆయుధాలను ధరించి రాకూడదు. 1959 ఆయుధాల చట్టం క్రింద నిర్వచించినవన్నీ ఆయుధాల క్రిందకి వస్తాయి.

**పోలింగు రోజు అభ్యర్థుల వాహనాలు**

- **శాసనసభ అభ్యర్థికి పోలింగురోజున వాహనాలు :**

- అభ్యర్థి స్వంత వినియోగానికి ఒక వాహనం (1)
- అభ్యర్థి ఎన్నికల ఏజంటుకు ఒక వాహనం (1)
- పార్టీ కార్యకర్తల కోసం ఒక్కొక్క వాహనం. (1)

  (శాసనసభ అభ్యర్థికి పోలింగు రోజున మొత్తం 3 వాహనాలకు అనుమతి ఇస్తారు.)
- పోలింగు రోజున లోక్‌సభ/శాసనసభ అభ్యర్థి నియోజక వర్గంలో లేనట్లయితే ఆయనకు అనుమతించిన వాహనాన్ని ఇతరులెవరూ వినియోగించరాదు.
- నాలుగు చక్రాలు, మూడు చక్రాలు, ద్విచక్ర వాహనాలను మోటారు వాహనాలుగా పరిగణిస్తారు. పోలింగు రోజున డ్రైవరుతో సహా వాహనంలో ఐదుగురు మించి ప్రయాణించకూడదు.

## అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు - తీసుకోవలసిన జాగ్రత్తలు

1. నామినేషన్ రోజు నుండి లెక్కింపు పూర్తయ్యే వరకు పెట్టిన ఖర్చులను అభ్యర్థులు చూపించాలి.

   అసెంబ్లీ అభ్యర్థి 28 లక్షలు, పార్లమెంటు అభ్యర్థి 70 లక్షల వరకు ఖర్చు పెట్టుకోవచ్చును.
2. రాష్ట్ర పార్టీ నుండి ప్రచారానికి, ఎడ్వర్‌టైజ్‌మెంట్లకీ, పంపిణీ చేసే సామాగ్రికి అయ్యే ఖర్చు కూడా అందరు అభ్యర్థుల మీద పంపిణీ చేస్తారు. అందుచేత ఈ ఖర్చులో ఒక వాటా మీరు చేసే ఖర్చులో భాగం అవుతుంది.
3. అభ్యర్థులు ప్రచారానికి వినియోగించే వాహనాలు, మైకులు, జెండాలు, బ్యానర్లు, కరపత్రాలు, కటౌట్లు, సభలు, సమావేశాలకు అయ్యే ఖర్చులను ఎన్నికల యంత్రాంగం నిర్ణయించే మార్కెట్ రేట్ల ప్రకారం లెక్కిస్తారు. సాధారణంగా వారు నిర్ణయించే మార్కెట్ రేట్లు మీకు లభించే దానికంటే ఎక్కువగా ఉంటాయి. ఆ రేట్ల వివరాలు రిటర్నింగ్ ఆఫీసరు నుండి తెలుసుకోవాలి. వాటికి అనుగుణంగా మీరు చేసే ఖర్చు వుండాలి.
4. ఈ అంశాలను దృష్టిలో వుంచుకుని అభ్యర్థులు తమ ఖర్చుల విషయంలో పొదుపు పాటించాలి. అసెంబ్లీ అభ్యర్థులు, 20 లక్షలకు మించకుండా, పార్లమెంటు అభ్యర్థులు 45 లక్షలకు మించకుండా స్థానిక ఖర్చులు పెట్టుకోవాలి. దానికి తగిన విధంగా రోజువారీ ఖర్చులను కుదించుకుని ఎన్నికల అధికారులు ఇచ్చే రోజు వారీ ఖర్చు పట్టికను పూరించాలి.

# ఎన్నికల ఖర్చులు - కొన్ని సూచనలు

1. అభ్యర్థి నామినేషన్ వేసిన రోజు నుండి లెక్కింపు జరిగి ఎన్నికల ఫలితాలు ప్రకటించే రోజు వరకు రోజు వారీ ఎన్నికల ఖర్చులను నమోదు చెయ్యాలి.

2. అభ్యర్థి నామినేషన్ వేసినప్పుడే రిటర్నింగ్ అధికారి ప్రతి అభ్యర్థికి రోజువారీ ఖర్చుల నమోదు నిమిత్తం ఒక రిజిష్టరును ఇస్తారు.

   అలాగే ఎన్నికల అనంతరం 30 రోజులలోగా ఎన్నికల ఖర్చుల దాఖలు నిమిత్తం అవసరమైన పట్టికలను, అఫిడవిట్ ఫారంలు ఇస్తారు. వీటిని తీసుకుని భద్రపర్చుకోవాలి.

3. అభ్యర్థి గాని, అతని ఎన్నికల ఏజంటు గాని, పార్టీగాని, బలపర్చే పార్టీలు, సంస్థలు వ్యక్తులు పెట్టే ఖర్చు అంతా అభ్యర్థి ఎన్నికల ఖర్చు కిందకే వస్తుంది. వాటిని నమోదు చెయ్యాలి.

4. రోజు వారీ ఖర్చులు ఒక క్రమపద్ధతిలో వుండాలి. తేదీలు వెనకాముందు కాకుండా చూసుకోవాలి. ఖర్చులకు ఓచర్లు ఒక క్రమసంఖ్యలో నిర్వహించాలి. ఎన్నికల అధికారులు ఇచ్చిన రిజిష్టర్‌లో సూచించిన విధంగా ఏరోజు ఖర్చు ఆ రోజు సాయంత్రానికి విధిగా నమోదు చేసి వుంచాలి.

5. ఎన్నికల అధికారుల పర్యవేక్షణ

   రోజువారి ఎన్నికల ఖర్చు రిజిష్టర్‌ను ఎన్నికల అధికారుల ఎప్పుడు కోరితే అప్పుడు పర్యవేక్షణకు సిద్ధంగా వుంచాలి. దాని కోసం ఎన్నికల అధికారి తరపున, ఎన్నికల అబ్జర్వర్ల తరపున ప్రత్యేక సిబ్బంది వుంటారు. వారిని అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంటు కలిసి వారి సూచనలు తీసుకోండి.

   ఎన్నికలు పూర్తయేలోగా కనీసం మూడుసార్లకి తగ్గకుండా ఈ పర్యవేక్షణ వుంటుంది. ప్రతి పర్యవేక్షణకీ మధ్య కనీసం 4 రోజులు వ్యవధి వుండేలా చూస్తారు.

   రోజువారి ఖర్చుల పట్టికను, ఓచర్లను అధికారులు కోరినప్పుడు అందించకపోవడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది.

6. ఎన్నికల ఖర్చుకు సంబంధించిన ఓచర్లన్నింటిపైనా అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంటు సంతకం విధిగా వుండాలి. (ఓచర్లు తీసుకోవడానికి వీలు లేని పోస్టేజి, రైలు, బస్సు ప్రయాణాలు, వగైరాలకు తప్ప)

7. పోటీ చేసే అభ్యర్థుల రోజువారి ఎన్నికల ఖర్చు రిజిష్టర్ ఫొటో కాపీలను తన వద్ద వుంచుకుంటారు. ఈ వివరాలను ఎవరు కోరినా వారికి ఫొటో కాపీ రుసుం తీసుకుని అందిస్తారు. ఇలా అభ్యర్థుల రోజువారి ఖర్చులను బహిరంగ పరిచే ఏర్పాటును ఎన్నికల కమీషన్ చేసింది.

8. అభ్యర్థులు వినియోగించే వాహనాలు, మైకులు, అటోలు, జెండాలు, బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు సభావేదికలు వగైరాల మార్కెట్ రేట్లను ఎన్నికల యంత్రాంగం సేకరిస్తుంది.

   ఆ వివరాలను రిటర్నింగ్ ఆఫీసరును అడిగి తెలుసుకోవాలి. ఆ రేట్లకు అనుగుణంగా అభ్యర్థి చూపించే రేట్లు వుండేలా చూసుకోవాలి.

9. ఎన్నికలు పూర్తి కావడానికి, ఓట్ల లెక్కింపుకీ మధ్య చాలా కాలం విరామం వుంది. ఈ విరామం కాలంలో ఎలాంటి ఖర్చు లేకపోతే లేదు అని చూపించాలి. ఏవైనా ఖర్చులు ఉంటే వాటిని మాత్రమే చూపిస్తే సరిపోతుంది. ఓట్ల లెక్కింపు జరిగే రోజు ఖర్చులను మాత్రం విధిగా చూపించాలి.

10. లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు ప్రకటించిన తర్వాత 30 రోజులలోగా జిల్లా ఎన్నికల అధికారికి ఎన్నికల ఖర్చు వివరాలను దాఖలు చెయ్యాలి.

    1. రోజువారి ఎన్నికల ఖర్చు రిజిష్టరుతో పాటుగా ఇది సరైన ఖర్చు నమోదుగా అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంటు ధృవీకరణ పత్రం జత చెయ్యాలి.

    2. ఈ రిజిష్టర్లతో పాటుగా ఎన్నికల ఖర్చుల అబ్‌స్ట్రాక్ట్ స్టేంటుమెంటు (Abstract Statement)ను, బ్యాంక్

అకౌంట్ స్టేంటుమెంటును, అఫిడవిట్‌ను జతపర్చాలి. ఈ రెండు జత పర్చకపోతే తిరస్కరించబడుతుంది.

3. అన్ని ఓచర్ల మీద అభ్యర్థి లేని ఎన్నికల ఏజెంటు సంతకం వుండాలి.

4. ఎన్నికల ఏజెంటు ద్వారా ఎన్నికల ఖర్చును దాఖలు చేసినప్పుడు అభ్యర్థి దానిమీద కౌంటర్ సంతకం చెయ్యాలి.

### ఎన్నికల ఖర్చు నమూనా బడ్జెట్

| | |
|---|---|
| వాహనాలు, ప్రచార వాహనాలు.... | 8,00,000 |
| ప్రచార సామాగ్రి కరపత్రాలు, పోస్టర్లు..... | 1,50,000 |
| కేబుల్ టివీ, సినిమాస్లైడ్స్ వగైరా.... | 1,00,000 |
| బహిరంగ సభలు, మైకులు ప్రచారం... | 2,00,000 |
| జెండాలు, టోపీలు, ఫ్లెక్సిబ్యానర్లు, హోర్డింగ్‌లు.. | 1,75,000 |
| ప్రచార కార్యకర్తలకి భోజన వసతులు | 2,75,000 |
| పోలింగ్‌రోజు ఖర్చులు | 1,50,000 |
| ఇతరములు..... | 1,50,000 |

**గమనిక: వాహనాల పెట్రోల్ బిల్లులు, ప్రచార కార్యకర్తల ఖర్చులు, విధిగా రోజువారీ ఖర్చులుగా ఉండాలి. మిగిలిన ఖర్చులు ఏ రోజు చెల్లిస్తే ఆ రోజు ఖర్చుగా చూపించాలి.**

# పోలింగ్ ఏజెంట్లు - సూచనలు

ఎన్నికలలో పోలింగ్ రోజు అత్యంత ముఖ్యమైంది. రోజుల తరబడి చేసిన ప్రచారానికి, అభ్యర్థులు, కార్యకర్తలు పడ్డ శ్రమకు ఫలితాన్ని నిర్ణయించేది పోలింగ్ రోజు. అందుచేత పోలింగ్ రోజు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

### 1. ఎన్నికల శిబిరం

- ప్రతి పోలింగ్ స్టేషన్ దగ్గర విధిగా లోక్‌సత్తాపార్టీ ఎన్నికల శిబిరాన్ని ఏర్పాటు చేయాలి. ఒక టేబులు, రెండు కూర్చీలుపెట్టుకోవచ్చును 3×41/2 సైజు బ్యానరు కట్టుకోవచ్చును. దీని మీద అభ్యర్థి, పార్టీ పేరు ఎన్నికల గుర్తు పెట్టుకోవచ్చును.
- ఈ శిబిరం పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్ల వెలుపుల ఉండాలి. 100 మీటర్ల లోపు వరకు ఎన్నికల గుర్తును ఓటర్లకు ప్రచారం చేసుకోవచ్చును. ఎన్నికల శిబిరంలో ఓటర్ల జాబితా, స్లిప్పులు రాయడానికి తెల్లకాగితాలు, పెన్ను ఉండాలి. రాసే కార్యకర్తలు, ప్రచారం చేసే కార్యకర్తలు/ ఓటర్లను ప్రోత్సహించి ఓటింగ్‌కు రాబాట్టె కార్యకర్తలు ఉండాలి.

### 2. పోలింగ్ ఎజెంట్లు

అసెంబ్లీ /పార్లమెంట్ అభ్యర్థులు ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ఒక ఎజెంటును, ఇద్దరు రిలీవింగ్ ఏజెంట్లను నియమించుకోవచ్చును. లోకసత్తా పార్టీ అభ్యర్థులు అన్ని పోలింగ్ స్టేషన్లలోను విధిగా ఎజెంట్లు ఉండేలా చూసుకోవాలి.

### 3. పోలింగ్ ఎజెంట్లు - అర్హతలు

- పోలింగ్ ఎజెంట్లు విధిగా స్థానికంగా ఓటరు అయి ఉండాలి.
- అతనికి విధిగా ఓటరు గుర్తింపు కార్డు ఉండాలి. ఓటరు గుర్తింపు కార్డు లేకపోతే ఓటర్ల జాబితాలో ఏభాగంలో ఏ సీరియల్ నెంబర్ కింద అతని పేరు నమోదై ఉన్నదో రాసి, రెండు ఫొటోలను రిటర్నింగ్ అధికారికి ఇచ్చి ముందుగానే గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి.
- పోలింగ్ ఎజెంటు నియామాకానికి స్థానికంగా ఓటరుగా ఉండడం, గుర్తింపు కార్డు ఉండడం అవసరం.

### 4. పోలింగ్ ఎజెంట్ల నియామకం

ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి 175 నుండి 250 పోలింగ్ స్టేషన్లు ఉంటాయి. పోలింగ్ ఎజెంట్ల నియామక

పత్రాలు (ఫారం 10) 800 నుండి 1000 వరకు ముందుగానే సేకరించుకోవాలి. లేదా జిరాక్స్ చేయించుకోవాలి. స్థానికగా ఉన్న పోలింగ్ ఏజెంట్ల పేర్లు, ఓటరు గుర్తింపు కార్డు నెంబర్లు తీసుకోవాలి. గుర్తింపు కార్డు లేకపోతే రిటర్నింగ్ అధికారికి వారి ఫోటోలు రెండు ఇచ్చి గుర్తింపు కార్డులను తీసుకోవాలి. అన్ని పోలింగ్ స్టేషన్లలో అర్హులైన పోలింగ్ ఏజెంట్ల నియామాకానికి తగిన యంత్రాంగాన్ని ముందుగానే ఏర్పాటు చేసుకోవాలి.

## 5. పోలింగ్ ఏజెంట్లు తమ దగ్గర వుంచుకోవలసినవి

1. పోలింగ్ ఏజెంటుగా నియమించిన పత్రం (ఫారం 10)
2. ఎన్నికల గుర్తింపు కార్డు లేదా రిటర్నింగ్ అధికారి ఇచ్చిన గుర్తింపు పత్రం
3. ఆ పోలింగ్ స్టేషన్ ఓటర్ల జాబితా
4. తెల్లకాగితాలు, పెన్ను
5. అభ్యర్థి తరపున వేసే బ్రాస్ సీలు
6. ఓటర్ల జాబితాలో మరణించిన వారు, నివాసం లేని వారు, రెండు చోట్ల నమోదైనా వారి పేర్లను సీరియల్ నెంబర్లను పోలింగ్ ఏజెంటు ఒక కాగితం మీద రాసి పోలింగ్ అధికారికి ఇవ్వాలి. ఒక కాపీ తన దగ్గర ఉంచుకోవాలి. (పోలింగ్ ఏజెంట్ల హేండ్‌బుక్ 12సి 38)

**పోలింగ్ ఏజెంట్లు సెల్‌ఫోన్లు తీసుకొని పోకూడదు. పార్టీ పేరు, గుర్తు అభ్యర్థి ఫోటో ఉన్న బ్యాడ్జిలు ధరించకూడదు.**

## 6. పోలింగ్ ఏజెంట్లు ఏం చెయ్యాలి

- ➢ పోలింగ్ ప్రారంభానికి ఒక గంట ముందుగా పోలింగ్ ఏజెంట్లు తమ నియామక పత్రాలను పోలింగ్ అధికారులకు ఇవ్వాలి.
- ➢ పోలింగ్ అధికారి ఒక పాస్‌ను ఇస్తారు. తీసుకోవాలి.
- ➢ ఎ.వి.యం. తనిఖీలో, ముందుగా అవి పని చేస్తున్న తీరుపై నామూనా ఓటింగ్ ప్రదర్శనలో పాల్గొనాలి.
- ➢ ఎ.వి.యం. మీద బ్యాలెట్ పేపర్ సక్రమంగా అతికించినదీ లేనిదీ సరి చూసుకోవాలి.
- ➢ పోలింగ్ ప్రారంభం కాగానే ఫోటో గుర్తింపు కార్డుల తనిఖీసజావుగా జరిపించాలి. గుర్తింపు కార్డును ఏజెంట్లకు కూడా విధిగా చూపించమని కోరాలి.
- ➢ మరణించిన ఓటర్లు, స్థానికంగా నివాసం లేని ఓటర్లు వచ్చినప్పుడు అభ్యంతరం చెప్పవచ్చును. మరోకసారి గుర్తింపు తనిఖీ చేయమని కోరవచ్చును. సరైన ఓలరు కాదని కచ్చితమైన అధారాలు ఉంటే 2 రూపాయలు పోలింగ్ అధికారికి చెల్లించి ఆ ఓటును ఛాలెంజ్ చెయవచ్చును. మీరు దానికి తగిన అధారాలు చూపించగలగాలి. అంగవైకల్యంతో లేదా ఓట్లు వేసుకోలేని స్థితిలో ఉన్నవారు వచ్చినపుడు వారికి తోడుగా ఉండేవారే ఓటు వెయ్యాలి. అధికారులు వెయ్యకూడదు.
- ➢ శాసన సభ్యుడు మంత్రి ఓటరైతే అందరిలాగే ఓటు వేసి వెళ్ళిపోవాలి. అలా కాకుండా ఒక్కడే ఉంటే అభ్యంతరం చెప్పాలి. ఓటరు కాకపోతే అలాంటి వారు లోపలికి రావడానికి వీలులేదని చెప్పాలి.

## 7. స్లిప్పుల మీద పోలైన ఓట్ల సీరియల్ నెంబర్లు

పోలైన ఓటర్ల పేర్లను పోలింగ్ ఏజెంట్ తన దగ్గర ఉన్న జాబితాలో టిక్ చేసుకోవాలి. పోలైన ఓటర్ల సీరియల్ నెంబర్లను స్లిప్పులమీద రాసి బయట ఉన్న లోక్‌సత్తా పార్టీ ఎన్నికల శిబిరానికి పంపించాలి. స్లిప్పుల మీద నెంబర్లు రాసి పంపడాన్ని ఎన్నికల కమిషన్ అంగీకరించింది. (పోలింగ్ ఏజెంట్ల హేండ్‌బుక్ 12జి)

## 8. బ్యాలెంట్ ఎకౌంట్

➢ పోలింగ్ పూర్తియిన తరువాత ఇ.వి.ఎమ్.బాక్స్‌మీద సీలు వేయవచ్చును అలాగే ఇతర కవర్ల మీద సీలు వెయ్యవచ్చును.

➢ పోలింగ్ పూర్తయిన తరువాత పోలింగ్ అధికారి "బ్యాలెంట్ ఎకౌంట్" ఇస్తారు. దానిని విధిగా తీసుకోని రావాలి.

# కౌంటింగ్ ఏజెంట్ల నియామకం - సూచనలు

**1.** లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు ఎప్పుడు, ఎక్కడ జరిగేది, ఎన్ని టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నదీ అభ్యర్థులకు ఒక వారం రోజులు ముందుగానే రిటర్నింగ్ ఆఫీసరు తెలియజేస్తారు.

- ప్రతి అసెంబ్లీ సెగ్మెంటుకు సర్వసాధారణంగా 14 కౌంటింగ్ టేబుల్స్‌ను ఏర్పాటు చేస్తారు. అదనంగా రిటర్నింగ్ ఆఫీసరు దగ్గర 1 టేబుల్ ఏర్పాటు చేస్తారు.
- ప్రతి అభ్యర్థి 14 మంది కౌంటింగ్ ఏజంట్లను, రిటర్నింగ్ అధికారి టేబుల్ దగ్గర ఒక కౌంటింగ్ ఏజంటును మొత్తం 15 మందిని నియమించుకోవాలి.
- రిటర్నింగ్ అధికారి టేబుల్ దగ్గర వున్న కౌంటింగ్ ఏజంటును మొత్తం అన్ని టెబుల్స్ దగ్గరికి తిరిగి కౌంటింగ్ ఫలితాలు సేకరించుకునే అవకాశం కల్పిస్తారు. మిగిలిన 14 మంది ఎవరి టేబుల్ దగ్గర వారే వుండి ఫలితాలు నమోదు చేసుకుంటారు. వీరిని మరో టేబుల్ దగ్గరకి వెళ్లడానికి అనుమతించరు.
- అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంటు కౌంటింగ్ హాలులో పొల్గంటారు అన్ని టేబుల్స్ దగ్గర నుండి ఫలితాలు సేకరించుకోడానికి అనుమతిస్తారు.
- అంటే మొత్తం మీద అభ్యర్థి, ఎన్నికల ఏజెంటుతో పాటు, రిటర్నింగ్ అధికారి టేబుల్ దగ్గర కౌంటింగ్ ఏజెంటును, 14 మంది కౌంటింగ్ ఏజంట్లను ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి అనుమతిస్తారు.

**2. అసెంబ్లీ నియోజక వర్గాల లెక్కింపుతోపాటే లోక్‌సభ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కూడా అదే ప్రదేశంలో చేపడతారు. లోక్‌సభ అభ్యర్థులు తమ ఓట్ల లెక్కింపు కోసం పైన చెప్పిన తరహాలో ప్రత్యేకంగా కౌంటింగ్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలి.**

**3. కౌంటింగ్ ఏజంట్ల నియామకం**

- కౌంటింగ్ ఏజంట్లుగా ఎవరినైనా నియమించుకోవచ్చును. సెక్యూరిటీ కవర్ వున్నవారు, ప్రభుత్వోద్యోగులు మాత్రమే అనర్హులు.
- లోక్‌సభ/అసెంబ్లీ అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజంట్లు ఎవరైనా ఈ నియామకాలు చెయ్యవచ్చును.
- ఈ నియామకం విధిగా ఫారం 18 ద్వారానే చెయ్యాలి. తెల్లకాగితం మీద పేర్లు రాసి ఇస్తే అనుమతించరు.
- ఫారం 18లో విడివిడిగా గాని అందరు ఏజంట్లను ఒకే ఫారం 18లో గాని పూర్తి చేసి ఇవ్వవచ్చును.

ఏజంటు అడ్రసు, ఫోటో, సంతకం విధిగా వుండాలి. ఇలాంటి ఫారం 18 కాపీలను రెండింటిని తయారు చేసుకోవాలి.

**ఒక కాపీని కౌంటింగ్ తేదీకి మూడు రోజుల ముందుగా రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. అంటే మే 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా రిటర్నింగ్ అధికారికి ఈ నియామక పత్రాలను అందించాలి.**

**4. కౌంటింగ్ రోజు**

- కౌంటింగ్ ప్రారంభానికి ఒక గంట ముందు విధిగా ఏజంట్లు హాజరు కావాలి. ఆలస్యంగా వచ్చిన వారికి అనుమతి నిరాకరించే అధికారం రిటర్నింగ్ అధికారులకు వుంటుంది.
- ఫారం 18 రెండో కాపీని కౌంటింగ్ రోజున రిటర్నింగ్ అధికారికి ఇవ్వాలి. రిటర్నింగ్ అధికారి ఇచ్చే గుర్తింపు కార్డును, బాడ్జీని తీసుకోవాలి. రిటర్నింగ్ అధికారి ఎదుట డిక్లరేషన్ మీద ప్రతి కౌంటింగ్ ఏజెంటు సంతకం చెయ్యాలి.
- ఒక ఏజంటు రిటర్నింగ్ ఆఫీసరు టేబుల్ దగ్గర మిగిలిన ఏజంట్లు తమకు కేటాయించిన టేబుల్స్ దగ్గరే వుండాలి.

### 5. పోస్టల్ బ్యాలెట్లు

ముందుగా పోస్టల్ బ్యాలట్ల లెక్కింపు జరుగుతుంది. రిటర్నింగ్ ఆఫీసరు టేబుల్ దగ్గర ఈ లెక్కింపు జరుగుతుంది. అభ్యర్థులు లేదా ఎన్నికల ఏజంటు లేదా రిటర్నింగ్ ఆఫీసరు టేబుల్ దగ్గర నియమించబడిన కౌంటింగ్ ఏజంటు పాల్గనవచ్చును. పాల్గొన్నవారు ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చినది వివరాలు రాసుకోవాలి.

### 6. ఓట్లు లెక్కింపు

- ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషనలో ఓట్ల లెక్కింపు రౌండ్ల వారీగా జరుగుతుంది. ఒక్కొక్క టేబుల్ దగ్గర ఒక్కొక్క పోలింగ్‌స్టేషన్ ఓట్లు లెక్కింపు చేస్తారు. ముందుగా ఈ పోలింగ్ స్టేసన్‌లో ఎన్ని ఓట్లు పోలైనదీ వివరాలు (ఫారం 17 సి) తెలియజేస్తారు.
- దానిని అక్కడ టేబుల్ దగ్గర వున్న ఏజంటు రాసుకోవాలి. ఇ.వి.యం సీలు, పేపరు సీలు తొలగిస్తారు. పేపరు సీలు నెంబర్లు రాసుకోవాలి.
- తర్వాత ఇ.వి.ఎం తెర మీద ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చినదీ చూపిస్తారు. ఆ వివరాలను ఏజంట్లు రాసుకోవాలి.

**7.** ఏజంటు తనతో పాటు విధిగా తెల్ల కాగితాలు లేదా రౌండ్లవారీ లెక్కింపును రాసుకోడానికి వీలుగా ముందుగానే తయారుచేసుకున్న కాగితాలు గాని తీసుకువెళ్ళాలి.

1. ఇ.వి.ఎం. నెంబరు, పేపరు సీలు నెంబరు రాసుకోవాలి.
2. మొత్తం పోలైన ఓట్లు రాసుకోవాలి
3. రౌండ్ నెంబరు, పోలింగ్‌స్టేషన్ నెంబరు రాయాలి
4. అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు రాయాలి

మొత్తం పోలైన ఓట్లు, అభ్యర్థులందరికీ వచ్చిన ఓట్లు సరిసమానంగా వున్నదీ లేనిదీ చూసుకోవాలి.

**8.** రిటర్నింగ్ ఆఫీసరు దగ్గర వున్న కౌంటింగ్ ఏజంటు రౌండ్‌వారీగా అన్ని టేబుల్స్ దగ్గర నుండి వచ్చిన ఓట్లు వివరాలను రాసుకోవాలి. మొత్తం ఆ రౌండ్‌లో పోలైన ఓట్లు, అభ్యర్థులందరికీ వచ్చిన ఓట్లు సరిపోతున్నదీ లేనిదీ చూసుకోవాలి. సరిపోకపోయినా ఎక్కువ వచ్చినా రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చెయ్యాలి.

**9.** కౌంటింగ్‌లో నిర్దిష్టంగా తప్పిదాలు జరిగాయని భావించినప్పుడు లెక్కింపు పూర్తి అయిన తర్వాత ఫలితాలు ప్రకటించడానికి ముందుగా రీకౌంటింగ్‌ను అభ్యర్థి లేదా ఎన్నికల ఏజంటు రాతపూర్వకంగా కోరవచ్చును. తగిన కారణాలు చూపించాల్సి వుంటుంది. ఏదో ఒక రౌండ్‌లో తప్పు జరిగిందని భావించినప్పుడు ఆ పోలింగ్ స్టేషన్ లేదా కొన్ని పోలింగ్‌స్టేషన్లు ఓట్ల లెక్కింపు తిరిగి జరపాలని కోరవచ్చును.

నిర్దిష్టంగా ఇ.వి.ఎం. పేపరు సీళ్ళు నెంబర్లు తేడాలున్నప్పుడు పోలైన ఓట్ల సంఖ్యకి అభ్యర్థులందరికీ వచ్చిన ఓట్ల సంఖ్యలో తేడాలున్నప్పుడు ఇంకా ఇతర తీవ్రమైన తప్పిదాలు కనుగొన్నప్పుడు మాత్రమే రీకౌంటింగ్‌ను కోరాలి.

### 10. కౌంటింగ్ ఏజంట్లు తీసుకోవలసిన జాగ్రత్తలు

1. కౌంటింగ్ సమయానికి విధిగా 1 గంట ముందు కౌంటింగ్ హాలులో రిటర్నింగ్ అధికారి దగ్గరకు చేరాలి.
2. కౌంటింగ్ ఏజంట్లు విధిగా తమ నియామక పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి.
3. రిటర్నింగ్ అధికారి ఇచ్చే గుర్తింపు కార్డు, బాడ్జి తీసుకోవాలి
4. ఏ ఏజంటుకు కేటాయించిన టేబుల్ దగ్గరే ఆ ఏజంటు వుండాలి.
5. ప్రతి ఏజంటు తెల్లకాగితాలు లేదా రౌండ్లవారీగా ఓట్ల నమోదుకు రూపొందించుకున్న ఖాళీచార్టులు, పెన్ను తీసుకువెళ్లాలి.
6. కౌంటింగ్ హాలులో పొగ తాగడం నిషేదం
7. కౌంటింగ్ రహస్యాన్ని కాపాడతామన్న డిక్లరేషన్‌కు కట్టుబడి వుండాలి. సెల్‌ఫోన్లు వినియోగించటం, స్లిప్పులు మీద అంకెలు రాసి బయటకు పంపడం వంటివి చెయ్యకూడదు.
8. కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఏజంటుకు కేటాయించిన టేబుల్ దగ్గరే వుండి అన్ని వివరాలు విధిగా రాసుకుని రావాలి.

గమనిక : **ఎన్నికల ఫలితాల పట్టిక నమూనాలు జతపరచబడినవి.**

# లోక్‌సత్తా పార్టీ ఎన్నికల ఫలితాల పట్టిక

నియోజకవర్గం పేరు ...................................................................... కౌంటింగ్ ఏజెంటు

| రౌండ్ నెంబరు | ఇ.వి.యం. సీల్ | పోలింగ్ | పోలైన ఓట్లు | వివిధ పార్టీలకు ఇండిపెండెంట్లకు వచ్చిన ఓట్ల వివరాలు | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | ఇతరులు |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | |

# తుది జమాఖర్చుల సమర్పణకు మార్గదర్శకాలు

1. ఓట్ల లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు అధికారికంగా ప్రకటించిన రోజు నుండి 30 రోజుల లోగా లోక్‌సభకు, అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థులు విధిగా తమ ఖర్చుల తుది నివేదికలను జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలి. (జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టరు వుంటారు).
2. అభ్యర్థి నామినేషన్ వేసిన రోజు నుండి లెక్కింపు పూర్తయ్యే రోజు వరకు చేసిన రోజు వారీ ఖర్చులను రిటర్నింగ్ అధికారి ఇచ్చిన రిజిష్టరులో విధిగా చూపించాలి. కౌంటింగ్ రోజు ఖర్చును మర్చిపోకుండా రిజిష్టర్‌లో చూపించాలి.
3. ఎన్నికల ఖర్చుకు సంబంధించిన ఓచర్లన్నింటిపైనా అభ్యర్థి లేదా ఎన్నికల ఏజంటు సంతకం విధిగా వుండాలి. (ఓచర్లు తీసుకోడానికి వీలు లేని రైలు, బస్సు ప్రయాణాలు, పోస్టేజీలకు వగైరాలకు తప్ప).
4. జిల్లా ఎన్నికల అధికారికి తుది జమాఖర్చులుగా ఈ క్రింది వాటిని సమర్పించాలి.

**1. రోజువారీ ఖర్చుల రిజిష్టరు**

నామినేషన్ వేసిన నాటి నుండి కౌంటింగ్ పూర్తయ్యే వరకు రోజువారీ ఖర్చుల్ని నమోదు చేసిన రిజిష్టరు మరియు అభ్యర్థి లేదా ఎన్నికల ఏజంటు సంతకం చేసిన ఒరిజినల్ ఓచర్లు

**2. ఎన్నికల ఖర్చుల సంగ్రహ వివరాలు**

ఎన్నికల ఖర్చుల వివరాలు తెలిపే సంగ్రహ పట్టికలు. అన్నీ ఒకే ఫారంలో 6 భాగాలుగా వుంటాయి. (ఈ సంగ్రహ స్టేట్‌మెంట్ ఫారాన్ని జతపరుస్తున్నాం)

ఎ) **పార్ట్ – I :** అభ్యర్థి పేరు, నియోజకవర్గం వివరాలు ఎన్నికల ఏజంటు పేరు అడ్రసు వగైరాలు వుంటాయి వాటిని పూరించాలి.

బి) **పార్ట్ – II :** ఇందులో మీరు ఏ పార్టీ తరఫున పోటీ చేస్తున్నది వివరాలు వుంటాయి.

ఇందులో మీ పార్టీ మీ తరఫున ఏదైనా ఎన్నికల ఖర్చును భరించినదా అన్న అంశం (V) కూడా వుంది.

దీనికి 'No' అని రాయాలి.

అలాగే అంశం VI అభ్యర్థి పేరు మీద వ్యక్తులు, అభిమానులు ఎన్నికల ప్రకటనలు, టీ.వి ప్రచారం కోసం ఖర్చు చేసి వుంటే వారి పేర్లు, అడ్రసులు వివరాలు మాత్రం రాయాలి. అలాంటి ఖర్చు లేనప్పుడు దీనికి కూడా 'No' అని రాయాలి.

**రాష్ట్ర పార్టీ తన అభ్యర్థి పేరు ప్రస్తావించకుండా చేసిన ప్రచార ఖర్చు ఆ అభ్యర్థి ప్రచారం ఖర్చుగా జమ చెయ్యనవసరం లేదు. ఉదా: అభ్యర్థి పేరు లేకుండా జనరల్ ప్రచారానికి ఇచ్చిన జెండాలు, టోపీలు, టీషర్ట్‌లు వగైరాలు...** (పేజి 53, కాండిడేట్స్ హేండ్‌బుక్)

సి) **పార్ట్ – III :** ఎన్నికల ఖర్చుల సంగ్రహపట్టిక

- ఈ పార్ట్‌లో ముందుగా ఒక పట్టిక వుంటుంది. అందులో 8 అంశాల మీద వివరణలు ఇవ్వాలి.
- రోజువారీ ఎకౌంటు పుస్తకం నుండి ఈ 8 అంశాలను హెడ్స్ వారీగా విభజించుకోవాలి. ఏ అంశం ఎదురుగా ఆ హెడ్ కింద జరిగిన ఖర్చు మొత్తాలను నమోదు చెయ్యాలి.
- మీ రోజువారీ రిజిష్టరులో వచ్చిన మొత్తం ఖర్చు ఈ 8 అంశాల ఖర్చు మొత్తం సరిపోవాలి.

**గమనిక: ఈ పట్టికలో అభ్యర్థి పేరు మీద పార్టీ పెట్టిన ఖర్చు (3వ కాలం) 'Nil' గా చూపించండి**

అభ్యర్థి పేరుతో వ్యక్తులు అభిమానులు ఇచ్చిన ప్రకటనల ఖర్చు (4వ కాలం ఖర్చు) వుంటే వాటి వివరాలు అవి ఏ

హెడ్‌కిందకి వస్తే ఆ హెడ్‌కు ఎదురుగా చూపించాలి. లేకపోతే 'Nil' రాయాలి.

8 అంశం తరువాత చివరిగా ఏక మొత్తంగా వచ్చిన గ్రాంటు అన్న అంశాన్ని 'Nil' గా చూపించాలి.

**డి) పార్ట్ IV లో వాహనాల వినియోగ ఖర్చు**

ఇందులో వినియోగించిన వాహనం నెంబర్లు, ఏ తరహా వాహనం (కారు, జీపు, ఆటో) ఎన్ని రోజులు వినియోగించిందీ, ఎంత ఖర్చు అయిందీ వాహనాల వారీగా పట్టికలో నింపాలి. రోజువారీ ఖర్చుల రిజిష్టర్ నుండి వాహనాల మీద చేసిన ఖర్చును వేరు చేసి ఈ పట్టికలో సక్రమంగా పూరించాలి. ఈ పట్టికలో 5, కాలమ్ 'Nil' రాయాలి. 6వ కాలమ్ కూడా 'Nil' రాయాలి. ఎవరైనా వ్యక్తులు మీ పేరు మీద వాహనాల ఖర్చు భరించి వుంటే దానిని రోజు వారీ ఎకౌంటు రిజిష్టరును అనుసరించి మాత్రమే రాయాలి.

చివరిగా వాహనాల మీద అయిన మొత్తం ఖర్చును రాయాలి.

(వాహనం అద్దె + ఆయిల్ + డ్రైయివరు బేటాలు విడివిడిగా చూపించాలి.)

**ఇ) పార్ట్ V బహిరంగ సభ ఖర్చులు**

బహిరంగ సభలు పెట్టి వుంటే వాటి ఖర్చు చూపించాలి. లేకుంటే 'Nil' రాయాలి. రోజువారీ రిజిష్టరు ఆధారంగా రాయాలి.

**ఎఫ్) పార్ట్ VI పార్టీ నాయకుల పర్యటన ఖర్చులు**

ఇందులో నాయకుల పర్యటన తేదీలు, ప్రచార ఖర్చుల వివరాలు ఈ పార్ట్‌లో నమోదు చెయ్యాలి. అలాంటి పర్యటన ఏర్పాట్లు లేనివారు 'Nil' రాయండి.

రోడ్‌షోల సందర్భంగా అలాంటి ఖర్చు రిజిష్టర్‌లో చూపించి వుంటే దాని ఆధారంగా ఈ పార్ట్‌ను పూర్తిచేయండి. నాయకులు ట్రావెలింగ్ ఖర్చులు రాయనక్కర లేదు. బసచేసినప్పుడు హోటల్ ఖర్చు, భోజన ఖర్చు రాయాలి.

ఈ పార్ట్ I, II, III, IV, V, VI లను పూర్తి చేసిన తర్వాత అభ్యర్థి పేరు, సంతకం, తేదీ, స్థలం పూరించాలి.

## 3. అఫిడవిట్ - నోటరీ

ఎన్నికల జమాఖర్చులకు సంబంధించిన అఫిడవిట్ (Appendix, XXX 1-B) ను పూర్తి చేసి దానిని నోటరీ చేయించాలి.

## 4. ఎకనాలెడ్జిమెంట్

చివరగా ఒక ఎకనాలెడ్జిమెంటు ఫారం వుంటుంది. దానిని కూడా మీరు తీసుకువెళ్లాలి. ఎకౌంట్లు సమర్పించిన తర్వాత జిల్లా ఎన్నికల అధికారి నుండి ఎకనాలెడ్జిమెంటును విధిగా తీసుకోవాలి.

లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు ప్రకటించిన తర్వాత 30 రోజులలోగా జిల్లా ఎన్నికల అధికారికి ఎన్నికల ఖర్చు వివరాలను దాఖలు చెయ్యాలి.

1. రోజువారి ఎన్నికల ఖర్చు రిజిష్టరుతో పాటుగా అన్ని ఓచర్ల మీద అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంటు సంతకం వుండాలి. ఇది సరైన ఖర్చు నమోదుగా అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంటు ధృవీకరణ పత్రం జత చెయ్యాలి.
2. ఈ రిజష్టర్లతో పాటుగా ఎన్నికల ఖర్చుల సంగ్రహ స్టేంటుమెంటు వుండాలి.
3. నోటరీ చేయించిన అఫిడవిట్ వుండాలి.
4. రోజువారీ ఖర్చుల రిజిష్టరుతో పాటు సంగ్రహ స్టేంటుమెంటు, అఫిడవిట్‌లు జత పర్చాలి. ఈ మూడింటిని సమర్పించకపోతే ఖర్చుల నివేదిక తిరస్కరించబడుతుంది.
5. ఎన్నికల ఏజెంటు ద్వారా ఎన్నికల ఖర్చును దాఖలు చేసినప్పుడు అభ్యర్థి దానిమీద కౌంటర్ సంతకం చెయ్యాలి. ధృవపత్రం జతపర్చాలి
6. జిల్లా ఎన్నికల అధికారి నుండి ఎకనాలెడ్జిమెంట్ తీసుకోవాలి.

**గమనిక :** ఎన్నికల ఖర్చు తుది నివేదిక సమర్పించే ముందు అభ్యర్థులందరు హేండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదవండి. అందులోనే మీరు పూర్తి చెయ్యవలసిన స్టేట్‌మెంట్ నోటరీ చేయించవలసిన అఫిడవిట్ వున్నాయి. ★

## బోరబండ ఎన్నికల ప్రచారంలో జేపీ





ఎల్‌బీనగర్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న లోక్‌సత్తా పార్టీ కార్యకర్తలు

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15 Published on 1st April, 2014



ఎల్‌బీనగర్ బహిరంగసభలో ప్రసంగిస్తున్న జేపీ



హైదరాబాద్ (బోరబండ) లో 'ఈల భేరి'

Book-Post

PRINTED MATTER

To,

If not delivered please return to:

Lok Satta Times

8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad